ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 18, జూన్ 2025 16 పేజీలు




రైతుల ఖాతాల్లో భరోసా

## నిధులు జమ

రూ. 193.4 కోట్లు జమ చేసిన సర్కారు

ఇంకా 93 వేల మంది రైతుల ఎదురుచూపులు

ఈనెల 9 నాటికి రైతులందరికీ జమ చేయనున్న ప్రభుత్వం

2వ పేజీలో...




# ఖమ్మం జిల్లా అభివృద్ధిని.. కొనసాగించాలి

ముజమ్మిల్ ఖాన్

ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పటిష్ట చర్యలు

ప్రజలకు మన సంతోషాన్ని పంచాలి, వారిపై మన అసంతృప్తి ప్రదర్శించొద్దు

బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు అట్టహాసంగా ఆత్మీయ వీడ్కోలు

16 లో..

ఖమ్మం బ్యూరో : ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమ అంశాలలో ఖమ్మం జిల్లా కొనసాగిస్తున్న విజయగాధను కొనసాగించాలని బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ సంచాలకులుగా బదిలీపై వెళ్తున కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని జిల్లా అధికారుల బృందం నిర్వహించారు. కలెక్టరేట్ కు చేరుకున్న ముజమ్మిల్ ఖాన్ కు గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్.సి.సి. కెడేట్స్, ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రగతిని ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారని, స్నేహపూర్వక



2వ పేజీలో...

# డొంకదారి..ఏమైంది?

కలెక్టర్‌కు నివేదిక అందించారా.? లేదా..?

తూతూ మంత్రంగానే సర్వే చేసినట్లు ఆరోపణలు

అధికారులకు కూడా కబ్జాలో వాటాలు ఉన్నాయా.?

కోట్లు విలువ చేసే డొంకదారిలో రూముల నిర్మాణం

అడ్డుకుంటున్న అజ్ఞాత శక్తి ఎవరు.?

పంచాయతీ కార్యదర్శులు ఇంటినంబర్లు ఎలా ఇచ్చారు.?

ఫ్లెక్సీలు ఏర్పాటుతోనే సరిపెట్టుకున్న అధికారులు

కొత్తగూడెం, ప్రభాతవార్త:

గజం జాగ కనిపిస్తే చాలు వెంటనే తమ జాగాలోకి కలుపుకోవాలని చూసే వాళ్లున్న ఈ రోజుల్లో ఏకంగా పుక్కట్లో స్థలం ఉందంటే ఇక ఎవరు వదిలిపెడతారు... జిల్లా కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం ఏర్పాటు కావడంతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల్లో కొంత మంది



2వ పేజీలో...

## సాఫీగా జరుగుతున్న 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్

## ఛత్తీస్‌గఢ్‌లో విరుచుపడ్డ మావోయిస్టులు

ముగ్గురి హత్య

గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

చర్ల ,జూన్ 17,( ప్రభాతవార్త )

చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురిని మావోయిస్టులు హత్యచేదారు. పెద్దకొర్మా గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు దినేష్ మెడియం ఇటీవల జీజాపూర్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అప్పటి నుండి మావోయిస్టుల



2వ పేజీలో...



## 'డొంక దారి..' ఏమైంది..?

(మొదటి పేజీ తరువాయి..)

ఎక్కడ ఖాళీ జాగా కనిపిస్తేచాలు అక్కడ మకాం వేసి ఆ జాగాను ఆక్రమించుకొని దర్జాగా తమ పేరును మార్చుకుంటున్నారు. అయితే ఎన్నో ఏళ్లుగా ఉన్న డొంకదారిని సైతం హాంఫట్ చేసేశారు. ఆ డొంక దారి ఇప్పుడు వేసింది కాదు... ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన దారి... రైతులకు ఉపయోగపడేందుకు ఏర్పాటు చేసిన 60 మీటర్ల దారి ఇప్పుడు కనుమరుగవుతోంది. డొంక దారిని కొందరు కావాలని హాంఫట్ చేసేశారు. తమకు ఉపయోగపడే రహదారి వేరొకరికి ఉపయోగం లేదని భావించి ప్రభుత్వ దారి అంటూ అందరూ కబ్జాలు చేసుకోవడంతో ఇప్పుడు ఆ డొంకదారి కనుమరుగయ్యే ప్రమాదం నెలకొందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని, డొంక దారికి సంబంధించిన నక్షాలో కూడా 60 మీటర్ల దారి ఉంటే ఇప్పుడు ఎందుకు తగ్గిపోయిందని, మిగిలిన దారి ఎటెల్లిపోయిందంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. అయితే అధికారులు గతంలో హడావుడి చేసి ఆ నివేదికలను కలెక్టర్‌కు సమర్పించాలని చెప్పారు.. అయితే ఈ సర్వే జరిగి నెల రోజులు దాటినా కానీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ అధికారుల తీరును ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నోఏళ్లుగా ఉమ్మడి లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ. ఉమ్మడి చాతకొండ గ్రామపంచాయతీ. పరిధిలో ఉన్న డొంక రోడ్డు.. ఇప్పుడు కమర్షియల్ డొంక రోడ్డు గా మారింది. ఈ డొంక రోడ్డు ఉండడం వలన కొందరికి ఉపయోగముంటుంది. మరికొందరికి ఉపయోగ లేదు.. కానీ ఇప్పుడు ఈ రహదారిపై స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళనలు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం 40 అడుగులు ఉండాల్సిన ఈ డొంక రోడ్డు పూర్తిగా కబ్జాకు గురైంది. ప్రభుత్వ రహదారి కదా అని ఎవరికివారు రోడ్డును కబ్జా చేసుకుని దర్జాగా ఉన్నారు. మరికొందరు ఈ డొంక రోడ్డు ను అమ్ముకోవడం జరిగింది. అమ్ముకున్న రోడ్డు భూముల్లో ఇంటి నిర్మాణాలు ఇంటి నెంబర్లు సైతం రావడం జరిగింది. ఇక్కడ ఇంకా ప్రభుత్వ అధికారులకు ఎవరికి పట్టనట్టుగా ఇంటి నెంబర్లు సైతం పంచాయతీ అధికారులు ఇవ్వడం జరిగింది. లక్ష్మీదేవి పల్లి లోని మార్కెట్ యార్డ్ పక్కనుండి 60 అడుగుల రోడ్డు ఉంది. ఈ రోడ్డు చాతకొండ గ్రామపంచాయతీ కార్యాలయం వరకు డొంక రోడ్డు ఉండాలి. కానీ ఆ రహదారి పూర్తిగా కబ్జాకు గురైంది.

### – 'డొంక దారి..' ఏమైంది..?

పేదవాడు జాగా లేక నాలుగు కర్రలతో పూరి గుడిసెలు ఏర్పాటు చేసుకుంటే వెంటనే ఆగమేఘాల మీద వచ్చి వారిని అడ్డుకొని నానా హంగామా చేసి పేదోడి గుడిసెను అధికారులు కూలగొడుతున్న సంఘటనలు మనం చూస్తూనే ఉంటాం అయితే ఇక్కడ గుడిసె కాదు ఏకంగా కోట్లు విలువ చేసే డొంకదారిని ఆక్రమించుకొని బహుళ అంతస్తులు నిర్మిస్తున్న ఎవరు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. పేదవాడు గుడిసె ఏర్పాటు చేసుకుంటే కూలగొట్టే అధికారులకు డబ్బులున్నోడు అంతస్తులు మేడమిద్దెలు కడుతుంటే ఎందుకు కూలగొట్టడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులంతా తెలిసి కూడా మోనం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వేలు కాదు లక్షలు కాదు కోట్లు విలువచేసే సుమారు ఎకరం భూమి వరకు ఆక్రమణకు గురైన కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు... ప్రభుత్వ డొంకను సైతం అమ్మిన ఘనులు ఎవరు.? భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం సంజయ్ నగర్ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో విచ్చలవిడిగా రూముల నిర్మాణాలు చేసి కోట్ల రూపాయల సొమ్ము చేసుకున్న ఘనులు ఎవరిని ప్రభుత్వం వదలకుండా అమ్మి సొమ్ము చేసుకున్న వారు ఎవరిని ప్రజలు నిలదీస్తున్నారు అయితే పంచాయతీ కార్యదర్శులు సైతం ఇంటి నిర్మాణం కోసం ఇంటి నెంబర్లు కావాలని వచ్చే వారి వద్ద బాగానే డిమాండ్ చేసి అనధికారికంగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి అసలు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే ఆ భూమి ప్రభుత్వ భూమి నా ప్రైవేట్ భూమి నా లేదా వారికి చెందినద కొనుగోలు చేసిన భూమా అని ఆరా తీసిన తర్వాత ఇంటి నంబర్లు కేటాయించాల్సి ఉంది కానీ సదరు పంచాయతీ కార్యదర్శులు సంతకానికోరేటు చొప్పున వసూలు చేసి మరి ఇంటి నంబర్లు కేటాయించినట్లు ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

### – తూతూ మంత్రంగానే సర్వే చేసినట్లు ఆరోపణలు

ప్రభుత్వ స్థలమైన ప్రైవేట్ స్థలమైన గుడిసె లేదా పాక ఏర్పాటు చేసుకొని ఉందామని అనుకునే పేదోడి పట్ల ప్రభుత్వ అధికారులు మరికర్కశంగా ప్రవర్తిస్తున్నారు పేదోడు గుడిసె ఏర్పాటు చేసుకున్నాడు అని తెలిసిన వెంటనే ఆగమేఘాల మీద పరుగెత్తుకుని వచ్చే అధికారులు వారిని ముక్కుతిప్పలు పెట్టి ఆ గుడిసెలను గూర్చి వాళ్లకు నిలువ నీడ లేకుండా చేస్తున్నారు అయితే అదే ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించుకొని బహులా అంతస్తులు నిర్మిస్తున్న కానీ ఈ ప్రభుత్వ అధికారులు కనిపించడం లేదా అంటూ నిరుపేదలు నిలదీస్తున్నారు తాము ఉండడానికి కొంచెం జాగా ఇస్తే చాలు అనుకొని పాక ఏర్పాటు చేసుకునే నిరుపేదల నుండి భూమిని లాక్కునే అధికారులు కోట్లు విలువ చేసే భూములను దర్జాగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నా కానీ ఎందుకు నోరు మెదపడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు డబ్బులు ఉన్నోడికి ఒక న్యాయం నిరుపేద వాడికి ఇంకో న్యాయమా అంటూ అధికారుల తీరుని ఎండగడుతున్నారు పేదవాడు తమకు ముడుపులు మూట చెప్పలేదని వాడి ఇంటిని కూల్చివేసి తాము అడిగినంత డబ్బులు ఇచ్చే వాడికి అధికారులు కొమ్ముకాస్తున్నారు అంటూ తీవ్రంగా దుయ్యబడుతున్నారు. విచ్చలవిడిగా బహుళ అంతస్తులు... లక్ష్మీదేవి పల్లి మండలం సంజయ్ నగర్ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ డొంకదారిని ఆక్రమించుకొని విచ్చలవిడిగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారు. లక్ష్మీదేవిపల్లిలోని కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ నుండి సింగరేణి పంప్ హౌస్ వరకు ఉన్న డొంకదారి పూర్తిగా కబ్జాకు గురైంది సింగరేణి పంప్ హౌస్ నుండి కిలోమీటర్ పొడవున అక్రమంగా ప్రభుత్వ డొంకలో గదులు నిర్మించుకొని కోట్ల రూపాయలు సంపాదించుకున్న అక్రమార్కులు ఎవరంటూ ప్రజలు నిలదీస్తున్నారు అయితే ఇది ప్రభుత్వ భూమి అని తెలిసినా కూడా అధికారులు కూడా అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని వారి వద్ద నుండి భారీగానే ముడుపులు తీసుకొని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేసుకునేలా వారే ప్రోత్సహిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

### అధికారులకు కూడా కబ్జాలో వాటాలు ఉన్నాయా.?

"ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా చాతకొండ మరియు లక్ష్మీదేవి పల్లి రెవిన్యూ గ్రామాల పరిధిలో ప్రభుత్వ దారి కలదు కావున అట్టి దారి పక్కన గల రైతులు ఎవ్వరూ కూడా అట్టిదారి పైన వ్యవసాయం చేయరాదు అలా చేసినచో చట్టప్రకారము వారిపై చర్యలు తీసుకొనబడును కావున గమనించగలరు ఇట్లు లక్ష్మీదేవి పల్లి తాసిల్దార్"... అంటూ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి అధికారులు ఊరుకున్నారు ఇదంతా షరా మామూలే అంటూ ఆక్రమణదారులు ప్రభుత్వ డొంకదారిని దర్జాగా ఆక్రమించుకొని బహుళ అంతస్తులు నిర్మించుకుంటున్నారు ఆయన ఇక్కడ వచ్చిన చిక్కల్లా రైతులు దొంగ దారిలో ఎలాంటి వ్యవసాయం చేయకూడదని పెట్టారు కానీ డొంకదారిని ఆక్రమించుకొని ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదు కదా అని పలువురు మరీ ఎక్కువగా ఆక్రములు చేసుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వ్యవసాయం చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పడం వెనక ఆంతర్మేంటని పలువురు నిలదీస్తున్నారు అధికారులు సైతం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారే కానీ మరలా అటు దిక్కు తన్నెత్తి కూడా చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులకు సైతం వాటాలు.? కోట్లు విలువచేసే ప్రభుత్వ డొంకదారి ఆక్రమణకు గురై బహులా అంతస్తులు నిర్మిస్తున్నా కానీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక సదరు అధికారులకు సైతం వాటాలు ఉన్నాయంటూ స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు తమకు వాటాలు ఉండడం వల్లనే ఆక్రమణలు చేసుకున్న వారి దగ్గర నుంచి భారీగానే ముడుపులు రావడం వల్లనే అధికారులు నోరు మెదపడం లేదంటూ పలువురు చర్చించుకుంటున్నారు ఎక్కడైనా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైతే వెంటనే వెళ్లి సర్వేలు చేసి హద్దులు కేటాయించి ఫెన్సింగ్ తో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసే అధికారులు విషయంలో ఎందుకు నిశ్శబ్దం వహిస్తున్నారు అంటూ రైతులు నిలదీస్తున్నారు అయితే ఈ డొంక దారి ఆక్రమణలో అధికారుల వాటా ఉండడం వల్లనే వారు కూడా నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటూ స్థానికులు చెప్పుకుంటున్నారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన భూభారతి ద్వారా అయిన ప్రభుత్వ డొంక సమస్యకు మోక్షం లభిస్తుందా అంటూ స్థానిక రైతులు ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు భూభారతిలో దరఖాస్తు చేసుకున్న వారి భూములను మరల సర్వే చేసి హద్దులు కేటాయించి పరిష్కారం చూపెట్టడం జరుగుతుందని స్వయానా జిల్లా కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు అయితే రైతుల పొలాలకు వెళ్లిన ఏర్పాటు చేసిన ప్రభుత్వ డొంకదారిని కబ్జా చేశారని స్థానిక రైతులు ఆరోపణలు చేస్తూ ఈ దొంగ దారికి సంబంధించి సర్వే చేయాలని అధికారులకు విన్నవించారు అయితే గతంలో అధికారులు వచ్చి సర్వే చేసిన దొంగదారి మొత్తం ఆక్రమణ నిర్ధారించారు ఏది ఏమైనా తమా పొలాలకు దారి సమస్య పరిష్కారం అవుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### – కలెక్టర్‌కు నివేదిక అందజేశారా..? లేదా..?

అయితే ఈ డొంకదారి విషయంలో సర్వే చేసిన అధికారులు విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. అయితే ఆ నివేదికను కలెక్టర్‌కు అందించారా.? లేదా.? అంటూ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే పారదర్శకంగానే నివేదికలు ఇచ్చారా... లేదా ఎవరికైనా కొమ్ముకాస్తున్నారా..? అసలు ఆ నివేదికను జిల్లా బాస్‌కు ఇస్తే ఇప్పటి వరకు ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ డొంకదారి కబ్జాకు గురైతే జిల్లా బాస్ చూస్తూ ఊరుకోరని, అలాంటిది అధికారులు నివేదిక ఇచ్చినా కానీ ఎలాంటి యాక్షనన లేదంటూ... అసలు క్షేత్రస్థాయిలో వచ్చిన అధికారులు ఆ నివేదికను పూర్తిగా మార్చేసి ఇచ్చారా.. లేదా కావాలనే అక్కడ ఎలాంటి కబ్జాలు జరగలేదు, డొంకదారి మొత్తం బాగానే ఉందని నివేదికలో రాశారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా జిల్లా బాస్ స్పందించి ఈ డొంకదారి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

---

# రైతుల ఖాతాల్లో భరోసా నిధులు జమ

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

స్థానిక సమర శంఖం మోగించేవేళ రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమావుతున్నాయి... ఖరీఫ్ ప్రారంభంలో రైతు సాయం అందడం అన్నదాతకు ఉపయోగకరంగా ఉంటుంది... ఖమ్మం జిల్లాలో మొత్తం 3 లక్షల 53 వేల 794 మంది రైతులు ఉన్నారు... వారిలో రెండు లక్షల 60 వేల 791 మంది రైతులకు మంగళవారం ప్రభుత్వం రైతు భరోసా వారి ఖాతాల్లో జమ చేసింది.... తొలి రోజు193.44కోట్ల రూపాయలు జమ చేసింది.... పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం ఖాతాల్లో రైతు భరోసా నిధులను మంగళవారం జమ చేసింది. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ బట్టి విక్రమార్క తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన సంగతి తెలిసిందే. అదే సందర్భంలో రైతు భరోసా నిధులు విడుదల చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కాగా మంగళవారం ఖమ్మం జిల్లాలోని దాదాపు 70 శాతం రైతుల ఖాతాల్లో 193. 44 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. ఖమ్మం జిల్లాలో రైతు భరోసా పొందుతున్న రైతుల సంఖ్య మొత్తం 3 లక్షల 53 వేల 794. వీరందరికీ రైతు భరోసా కింద మొత్తం 436.84 కోట్ల రూపాయలు జమ చేయాల్సి ఉంది.

కాగా ప్రభుత్వం మంగళవారం 2 లక్షల 60 వేల 791 మంది రైతులకు మాత్రమే వారి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసింది. వీరికి గాను 193.44 కోట్ల రూపాయలు జమ చేయగా, ఇంకా జిల్లావ్యాప్తంగా 93003 మంది రైతులకు గాను 243. 4 కోట్ల రూపాయలు జమ చేయాల్సి ఉంది. మిగిలిన రైతులందరికీ కూడా ఈనెల 9 వ తేదీ నాటికి రైతు భరోసా నిధులు పూర్తిస్థాయిలో జమ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. .... వానల కోసం ఎదురుచూపులు.... ఈ సంవత్సరం రుతుపవనాలు ముందే వచ్చినప్పటికీ ,ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురవలేదు. దీంతో జూన్ మొదటి వారంలోనే మెట్ట పొలాల్లో యాసంగి పంటల విత్తనాలు వేయాల్సిన రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో జూన్ మొదటి వారంలో కురిసిన వర్షాలకు వేసిన పత్తి విత్తనాలు మొలకెత్తి పైరు కొంత పెరిగినప్పటికీ, వర్షాలు లేక వెలవెలబోతున్నాయి. వర్షాలు కురిస్తే వెంటనే విత్తనాలు వేసుకునేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారు.

ఖరీఫ్ ప్రారంభంలో భరోసా ఓ ఆసరా..... ఖరీఫ్ ప్రారంభ దశలోనే రైతులకు వ్యవసాయ ఖర్చులు పెద్ద ఎత్తున ఉంటాయి. ఈ తరుణంలో రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో వారిలో ఆనందం వ్యక్తం అవుతోంది. యాసంగి పంటలు వేసుకునేందుకు ప్రాథమిక పెట్టుబడికి రైతు భరోసా సాయంగా నిలుస్తుందని వారు పేర్కొంటున్నారు. ప్రధానంగా చిన్న సన్న కారు రైతులకు రైతు భరోసా ఒక ఆసరాగా నిలుస్తుందని వారు పేర్కొంటున్నారు. జూన్ మాసం సగానికి పైగా అయిపోవడంతో వర్షాలపై రైతుల్లో సందిగ్ధత నెలకొంది. ఈనెలఖరి నాటికైనా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిస్తేనే వ్యవసాయ పనులు పూర్తిస్థాయిలో ఊపందుకుంటాయని చెప్పవచ్చు.

---



# ఛత్తీస్‌గఢ్‌లో విరుచుపడ్డ మావోయిస్టులు

(మొదటి పేజీ తరువాయి..)

జాడ పోలీసులకు సమాచారం ఇస్తున్నాడన్న నెపంతో గ్రామస్తులను పది మంది ని బందీలుగా తీసుకెళ్లినారు. వీరిలో దినేష్ మోడియం కుటుంబంలోని జింగ్ మొడియం సోను మెడియం అనే ఇద్దరితోపాటు అనీల్ మాద్వి అనే గ్రామస్థుడిని నక్సలైట్లు హత్యచేసారు. మావోయిస్టులు బంధీలుగా ఉన్న మరో ఏడుగురు సభ్యులకు దేహశుద్ధి చేసి వదిలేసినట్లు తెలిసింది. ఈ ఘటనను పోలీసులు అధికారికంగా ధృవీకరించలేదు.

# గంజాయి నిర్మూలన దిశగా పోలీసుల అడుగులు

**-అనుమానిక ప్రాంతాలపై డాగ్‌స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు**

**-గంజాయి కిట్‌పై అవగాహన కల్పించిన ఎస్సైలు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని పలు ప్రదేశాలలో యువకులు గంజాయి కొనుగోలు చేయడం, సేవించడం వంటి సమాచారం అందుతున్న దృష్ట్యా పట్టణ ఎస్సైలు జీ.స్వప్న, బీ.రామకృష్ణలు నార్కోటిక్ టీం, నార్కోటిక్ డాగ్‌తో విస్తృత తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాలను, నిర్మానుష ప్రదేశాలను, బస్టాండ్ ఏరియాలను సందర్శించి పరిశీలించారు. అదేవిధంగా అక్కడ పరిసర ప్రాంతాల ప్రజలకు గంజాయి కిట్ ఏ విధంగా పనిచేస్తుందో అవగాహన కల్పించారు. ఎవరైనా గంజాయి అమ్మినా, కొనుగోలు, సేవించినట్లు సమాచారం అందితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా



ఉంచబడతాయని తెలియజేశారు. గంజాయికు సంబంధించిన అంశంలో ఏ విధంగా అయిన జోక్యం చేసుకుంటే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో నార్కోటిక్ సిబ్బంది, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులకు సహకరించండి .. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కండి

**-చర్ల సీఐ రాజువర్మ**

చర్ల, ప్రభాతవార్త :

పోలీసులకు సహకరించండి ... తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కండి, మావోయిస్టులు - ఆదివాసీల అభివృద్ధే ముద్ద అంటూ చర్ల సీఐ రాజువర్మ మంగళవారం ఒక ప్రకటనలో నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఇటీవల కాలంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన వరుస ఎదురుకాల్పులు (ఎన్‌కౌంటర్లు), అరెస్టుల వలన తీవ్రంగా నష్టపోయిన సీపీఐ (మావోయిస్టు) సాయుధ దళాలు తెలంగాణ ప్రాంతంలోకి వచ్చి ఆదివాసీ నివాస ప్రాంతాలను ఆధారంగా చేసుకుని సంచరిస్తున్నట్లు నమ్మకమైన ఆధారాలు లభిస్తున్నాయని, ముఖ్యంగా అశ్వాపురం, మణుగూరు, ఏడూళ్ళబయ్యారం, గుండాల, ఆళ్ళపల్లి పోలీసుస్టేషన్‌ల పరిధిలో గల అటవీ ప్రాంతాలలో సంచరిస్తున్నట్లు పలు మార్గాల ద్వారా సమాచారం అందుతుందని అన్నారు. సీపీఐ(మావోయిస్టు) సాయుధ దళాలు, దళ సభ్యులు లేదా అనుమానితులు, అపరిచిత వ్యక్తులు ఎవరైనా మీ ఆదివాసీ గుంపుల దగ్గరలో సంచరిస్తున్నట్లయితే వెంటనే పోలీసు నెంబర్ డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చి తగిన పారితోషకం పొందాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని, ఎట్టి పరిస్థితులలోను సమాచారం ఇచ్చిన వారిపేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. వారికి సహకరించిన, ఆశ్రయం కల్పించిన, సహాయం చేసిన అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, జూన్ 17 - ప్రభాతవార్త:



జిల్లా రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఎస్ పి రోహిత్ రాజు తో కలిసి రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో ఆ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ఈ నెల చివరి నాటికి రహదారులపై ఉన్న గుంతలు అన్ని పూడ్చాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరఫున ప్రణాళిక రూపొందించాలని డీఎంహెచ్‌వో ను ఆదేశించారు. ముందుగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, హాస్పిటళ్లను ఎంపిక చేయాలని తెలిపారు. అదేవిధంగా అంబులెన్స్‌లు, ట్రామా కేంద్రాలపై ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రామవరం ట్రామా కేర్ కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గం లో సిపిఆర్ మానిక్యూర్ కిట్లు అందుబాటులో ఉంచాలని, సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రమాదాలు సంభవించకుండా రహదారులపై సైన్ బోర్డులతో పాటు, రేడియం స్టిక్కర్లు, జీబ్రాలైన్లు, స్టాపేజీలు వంటి వాటిని ఏర్పాటు



చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికిఅధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశంలో గుర్తించి వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని. కళాశాలలు మరియు పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని రహదారుల్లో ప్రమాదకరమైన మలుపుల వద్ద అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్ళలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించాలన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద బజార్ మరియు చిన్న బజార్ ప్రాంతాలలో పార్కింగ్ కొరకు అనువైన స్థలాన్ని గుర్తించాలని ఆదేశించారు. రహదారుల్లో ప్రమాదాల నియాత్రలకు అన్ని శాఖలు సమన్వయంగా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రహదారి భద్రతపై రూపొందించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

నేలకొండపల్లి జూన్ 17 ప్రభాతవార్త :

రాజేశ్వరపురం గ్రామం వద్ద మంగళవారం నేలకొండపల్లి పోలీసులు వాహనాలను చెకింగ్ చేస్తుండగా అనుమానాస్పద స్థితిలో కనిపించిన చెన్నారం గ్రామం చెందిన టి.సైదులు అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా పలు మోటార్ బైక్ లు దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు చెప్పారు. నేలకొండపల్లి మండల పరిధిలో బజాజ్ డిస్కవరీ బైక్, నార్కెట్ పల్లి పరిధిలో రెండు పల్సర్ బైక్ లు, మట్టపల్లి పరిధిలో ఒక ట్రాక్టర్ ఇంజన్ , గ్లామర్ మోటార్ బైక్ దొంగతనానికి పాల్పడ్డాడని వారు చెప్పారు. వీటి విలువ సుమారు 5 లక్షల ఉంటుందని పోలీసులు చెప్పారు. మోటార్ బైక్ లు, ట్రాక్టర్ ఇంజన్ దొంగతనానికి పాల్పడిన టి. సైదులు పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ తెలిపారు.

# గుండెపోటుతో మాజీ సొసైటీ చైర్మన్ చెవుల ఆదయ్య మృతి

చంద్రుగొండ ప్రభాతవార్త :



మృతుడు ఫైల్ ఫోటో

చంద్రుగొండ మండలం గానుగపాడు సహకార సంఘం సొసైటీ మాజీ చైర్మన్ చెవుల ఆదయ్య (75) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. చెవులు ఆదయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంలో గానుగపాడు సహకార సంఘానికి చైర్మెన్ గా బాధ్యతలు నిర్వహించారు. అలాగే యాదవ కుల సంఘం బలోపేతానికి ఆయన యనలేని కృషి చేశారు. రెండు రోజుల క్రితం అతనికి గుండెపోటు రావడంతో వెంటనే కుటుంబ సభ్యులు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. చెవుల ఆదయ్య కు ముగ్గురు కుమారులు, భార్య మహాలక్ష్మి, ఉన్నారు. అందులో చిన్న కుమారుడు ప్రస్తుత గానుగపాడు సహకార సంఘం సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు పదవిలో కొనసాగుతున్నారు. చెవుల ఆదయ్య మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# ధర్తి అబా జన్ భగీదరీ అభియాన్ కార్యక్రమంపై గిరిజనులకు అవగాహన

అన్నపురెడ్డిపల్లి, జూన్ 17(ప్రభాతవార్త):

అన్నపురెడ్డిపల్లి మండలంలోని తొట్టిపంపు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ధర్తి అబా జన్ భగీదరీ అభియాన్ కార్యక్రమం పై అవగాహనకు ప్రత్యేక గ్రామసభను మంగళవారం నిర్వహించారు. గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహాలక్ష్మి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ధర్తి అబా జన్ భగీదరీ అభియాన్ కార్యక్రమంలో మీసేవ కేంద్రం ద్వారా అందిస్తున్న ఆధార్ నమోదు, జాబ్ కార్డు నమోదు. ఆధార్ సవరణలు, కిసాన్ క్రెడిట్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా కార్డు నమోదు. కుల ధ్రువీకరణ పత్రాలు, నివాస ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు. జన్ధన్‌అకౌంట్ ఓపెనింగ్. వంటి పలు ప్రజాసేవలకు గ్రామంలో రెండు రోజులు పాటు క్యాంప్ నిర్వహించబడుతుందని తెలియజేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనంకు అవసరమగు ధృవీకరణపత్రాలకై ఈ సేవలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, గిర్ధవర్ మధుసూదన్, ఎఎన్ఎం దుర్గాభవాని, మీసేవ కేంద్రం నిర్వాహకుడు కాక వెంకట్, గిరిజనులు తదితరులు ఉన్నారు.



# కరకట్ట నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

-గోదావరి ముంపు నుండి భద్రాచలాన్ని రక్షించాలి
-చిత్తశుద్ధి లేని జిల్లా మంత్రుల హామీల
-పోలవరం బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలానికి జరిగే నష్టానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలి
-పోలవరం బ్యాక్ వాటర్ ముంపు పై రీ సర్వే చేయించాలి..... సిపిఎం బృందం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణం గోదావరి ముంపుకు గురి కాకుండా రూ.38 కోట్లతో సుభాష్ నగర్ కాలనీ వైపు నిర్మిస్తున్న కరకట్టను త్వరితగతిన పూర్తి చేయాలని, గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణాన్ని రక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు అన్నారు. నిర్మాణంలో ఉన్న కరకట్ట పనులను సిపిఎం బృందం నేడు పరిశీలించింది. అనంతరం ఇరిగేషన్ అధికారులను కలిసి కరకట్ట పనులకు సంబంధించిన అంశాలను చర్చించడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన కరకట్టను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను మంజూరు చేసి పనులు ప్రారంభించినప్పటికీ నేటికీ కరకట్ట పనులు పూర్తి కాలేదని నత్తనడకన పనులు సాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు జిల్లాలోని ముగ్గురు మంత్రులు కరకట్టను త్వరితగతిన పూర్తి చేస్తామని భద్రాచలం ముంపు నుండి రక్షిస్తామని హామీలు గుప్పించి ఆ మాటే మరిచారని అన్నారు. ప్రారంభంలో హడావుడి చేసిన మంత్రులకు కరకట్ట నిర్మాణం పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. వర్షాకాలం వచ్చే లోపు కరకట్ట పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలికిన మంత్రులు కరకట్ట ఇంకా ఎందుకు పూర్తి కాలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. భద్రాచలం ఎంపీ,ఎమ్మెల్యేలకు ఈ సమస్య పట్టదని విమర్శించారు. పోలవరం బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలానికి జరిగే నష్టానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. నిత్యం రామజపం చేసే బిజెపి వారికి భద్రాచలం రాముడు మునుగుతున్న పట్టదా అని ప్రశ్నించారు.పోలవరం బ్యాక్ వాటర్ ముంపు పై రీ సర్వే చేయించాలని డిమాండ్ చేశారు.. గతంలో నిర్మించిన పాత కరకట్టను ఎత్తు పెంచి, పొడిగించి పటిష్టంగా నిర్మించేందుకు కావలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలని అన్నారు. గోదావరి ఫ్లడ్ మాన్యువల్ ను మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కరకట్టను పూర్తి చేసి పాత కరకట్టకు నిధులు మంజూరు చేయాలని లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో దశల వారి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**-ఇరిగేషన్ అధికారులతో సిపిఎం బృందం భేటీ**

కరకట్ట పనులు పరిశీలన అనంతరం ఇరిగేషన్ ఈ ఈ,డి ఈ జేఏలతో సిపిఎం బృందం భేటీ అయింది. కరకట్ట పనులు ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఈ మహమ్మద్ జానీ మాట్లాడుతూ కరకట్ట నిర్మాణంలో అంతర్భాగమైన హై లెవెల్ రోడ్డు నిర్మాణానికి సర్వే చేసి ఎస్టిమేషన్స్ నేషనల్ హైవే అధికారులకు పంపడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తిచేసి సుభాష్ నగర్ కాలనీ లోకి వరద రాకుండా తగు చర్యలు చేపడతామని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ ముంపు పై ఆంధ్ర,తెలంగాణ అధికారులతో జాయింట్ సర్వేకు అప్పిలు చేశామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా హైదరాబాద్ ఐఐటి ఇంజనీరింగ్ నిపుణులతో సర్వే చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ సర్వే బృందంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, అజయ్ కుమార్, ధనకొండ రాఘవయ్య, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలిచి రైతులకు మేలు జరిగే కార్యక్రమాలను చేపట్టిందని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ అన్నారు. మంగళవారం లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం వర్షాకాలం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించి రైతులకు మేలు చేసే చర్యలు చేపట్టిందని, రాష్ట్రంలో 70లక్షల మందికి పైగా రైతులకు ఎకరానికి రూ.6వేలు చొప్పున రైతు భరోసా పథకం ప్రారంభించడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలోనే రైతుల కోసం లక్షకోట్లు ఖర్చు చేయడం హర్షించదగ్గర విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నాటరాజస్వామి, శిరపు అప్పులరెడ్డి, మద్ది రామిరెడ్డి, శ్రీనివాసరావు, సందీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మేజర్ పంచాయతీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మేజర్ పంచా యతీలో నెలకొన్న సమస్య లను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ సురేష్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలం దృష్టిలో వుంచుకొని ముందుగానే సైడ్ డ్రెయిన్‌లను శుభ్రం చేయాలని, రోడ్డుకు ఇరువైపులా వున్న పిచ్చి మొక్కలను తొలగించాలని, అదేవిధంగా దోమల మందు పిచికారి చేయాలని, వీధి దీపాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, రోడ్లమీద నిల్వ నీరు లేకుండా చూడాలని తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన పంచాయతీ సెక్రటరీ సురేష్ సమస్యలను తొందర్లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, బీసీ సెల్ అధ్యక్షులు గోరంట్ల వేంకటేశ్వర రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంబత్తిని రాము, మహిళా ఉపాధ్యక్షురాలు కొప్పుల సౌజన్య, టౌన్ కార్యదర్శి గాధంసెట్టి కిషోర్, యువజన నాయకులు తదికల బుల్లెబాయ్, ఎన్నామూరి సృజన్, గంపల రమేష్, మైప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసిన వసుధ ఫౌండేషన్

చర్ల, జూన్ 17, ప్రభాతవార్త :



ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చర్ల మండల ం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన మహిళ కాకర్లపూడి విజయలక్ష్మికు వసుధ ఫౌండేషన్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్న ఆమె వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజును ఆశ్రయించింది. సానుకూలంగా స్పందించిన చైర్మన్ కాకర్లపూడి విజయలక్ష్మి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజుకు సూచించారు. దీంతో మంగళవారం చర్లలలో జరిగిన కార్యక్రమంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం విశ్రాంత కార్యనిర్వహణ అధికారి వేగేశ్న రామకృష్ణంరాజు చేతుల మీదుగా కాకర్లపూడి విజయలక్ష్మికి రూ.10వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## సమ్మిలిత విద్య ఆవశ్యకతపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో సమ్మిలిత (ఇన్‌క్లేసివ్) విద్యయొక్క ఆవశ్య కతపై మంగళ వారం తల్లిదండ్రులకు, విద్యార్ధులకు అవగాహన కల్పించారు. లక్ష్మీనగరంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఒకే తరగతి గది విదానంలో సాధారణ విద్యార్ధులతో పాటు విభిన్నసామర్థ్య నైపుణ్యాలు కలిగిన పిల్లలకు సహాయ భోధనోపకరణాలు ఉపయోగిస్తూ విద్యను అందించే విధానమే సమ్మిలిత విద్యయొక్క ఉద్దేశ్యమని వక్తలు తెలిపారు. అందరికి విద్య... అందరితో విద్య అభ్యసించే విదానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు సతీష్, రాగిని, బాబురావు, విద్యార్థులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, లక్ష్మీనగరం ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## వంట ఏజెన్సీలకు శిక్షణ


దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలోని జడ్పీహెచ్ఎస్ పర్ణశాల దుమ్ముగూడెం, నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణ కార్యక్రమాన్ని విద్యాశాఖ అధికారులు నిర్వహించారు. వంట వండేటప్పుడు, వడ్డించేటప్పుడు పాటించే పద్ధతులు బియ్యంను శుభ్రంగా కడుగుట, కూరగాయలు శుభ్రంగా కడుగుట, వంటపాత్రలు శుభ్రపరుచుట, తలకు క్యాప్ హెప్రాన్ వేసుకోవాలని, వంట పాత్రలపైన మూతలు, మంచినీటిని ఉపయోగించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల ఇంచార్జ్ హెచ్ఎం ఏ.జే.ప్రభాకర్, నర్సాపురం హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు, దుమ్ముగూడెం హెచ్ఎం ఏ.వీ.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో దోమల మందు పిచికారి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలో గౌరవరం, దుమ్ముగూడెం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న మంగువాయిబాడువ ఆశ్రమ పాఠశాలలో స్పెషల్ రౌండ్ ఐఆర్ఎస్ దోమల మందును మంగళవారం పిచికారి చేశారు. వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త చర్యగా దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్‌లు నాగేశ్వరరావు, ధర్మయ్య, ఏఎన్ఎం పార్వతి, హెడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష, పలువురు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలను అమలు చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఏఎస్పీ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకుడు మల్లుదొర ఆధ్వర్యంలో దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న భూ లావాదేవీలను నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 1/70 చట్టానికి వ్యతిరేకంగా కొనుగోలు, అమ్మకాలు జరుగుతున్న భూముల పట్టాలు రిజిస్ట్రేషన్ నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో కారం గోపాల్, కుంజా సీతయ్య, స్వామి, సోందె సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి

## - గుత్తి కోయ గ్రామాల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేసిన పోలీసులు



**కొత్తగూడెం క్రైం, జూన్ 17 - ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఓఎస్డి నరేందర్ సూచనలతో టేకులపల్లి సిఐ టి.సురేష్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగారం,పెద్ద వెంకటాపురం గుత్తి కోయ గ్రామాలలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రొగ్రామ్ ను నిర్వహించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని,అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా కల్పించారు.అలాగే తెలియని వ్యక్తులు తమ తమ గ్రామాలలోకి ప్రవేశిస్తే వారికి ఆశ్రయం కల్పించొద్దని టేకులపల్లి సిఐ సురేష్ సింగారం,వెంకటాపురం గుత్తికోయ గ్రామస్తులకు తెలియజేశారు.ఇటీవల వరుస ఎదురు కాల్పులు,అరెస్టుల వలన అసాంఘీక శక్తులు తమ రక్షణ కోసం చత్తీస్గడ్ ప్రాంతానికి దగ్గరగా ఉన్న తెలంగాణలోని సరిహద్దు గ్రామాల్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున గుర్తు తెలియని వ్యక్తులు,మావోయిస్టు సానుభూతిపరులు మీ గ్రామానికి మీ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు కనిపిస్తే స్థానిక పోలీసులకు లేదా 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని,అట్టి సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి తగిన నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అసాంఘిక వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని వారికి దూరంగా ఉండాలని తెలియజేశారు. యువత మంచిగా చదువుకొని ప్రభుత్వ ,ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు సంపాదించాలని,క్రీడల్లో రాణించాలని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో అళ్లపల్లి ఎస్సై ఎం.సోమేశ్వర్ మరియు టీజీఎస్పీ సిబ్బంది , స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# రోస్టర్ రిజిస్టర్ తనిఖీ చేసిన సింగరేణి ఎస్సి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్

**కొత్తగూడెం, జూన్ 17 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని ఎస్సి అండ్ ఎస్టి లైసన్ సెల్ నందు మంగళవారం సింగరేణి ఎస్సి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్, ఎస్సి అసోసియేషన్ సభ్యుల బృందం సింగరేణి సంస్థలోని ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగులపదోన్నతులకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను ఈరోజు చేశారు. ఎస్సి చీఫ్ లైసన్ ఆఫీసర్, మణుగూరు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఎస్సి రోస్టర్ పరిశీలన కమిటీతో కలిసి సింగరేణి లో అమలు చేస్తున్న రోస్టర్ రికార్డు లను తనిఖీ చేసినారు. ఎస్సి ఉద్యోగులకు కేటాయించిన పదవులను వారితోనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచనలు అన్నారు. రోస్టర్ విధానం అమలులో కొన్ని సలహాలు సూచనలు ఇచ్చినారు. అలాగే ఎస్సీ ఉద్యోగులకు ప్రమోషన్లు అమలు చేస్తున్న తీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, ఎస్సి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘ ప్రెసిడెంట్ డాక్టర్ ఈ రాజేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ ఎం.వేంకటేశ్వర రావు, జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, కార్పోరేట్ ఎస్సి లైసన్ ఆఫీసర్ అసోసియేషన్ జి.మాలకొండయ్య, ఏజిఎం(పర్సనల్) పిఎం వింగ్ జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, పర్సనల్ మేనేజర్ సివిఎస్. మూర్తి, లైసన్ సెల్ ఇంచార్జ్, కమిటీ సభ్యులు పి.అంకుష్, బి.విజేందర్, సిహెచ్.నాగరాజు, ఎం.రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# వందేళ్ల ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి

## - గ్రామీణ ప్రజల సమస్యలపై స్పందించేది సీపీఐనే

## - గ్రామశాఖల మహాసభలో సాబీర్‌పాషా




**కొత్తగూడెం, జూన్ 17 - ప్రభాతవార్త:**

వందేళ్ల సుదీర్ఘ పోరాటాల స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. మండలంలోని ఉమ్మడి సీతారాంపురం, వేపలగడ్డ, లాలుతాడా పంచాయతీల పరిధిలోని 14 గ్రామాల మహాసభ సోమవారం రాత్రి జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి ఏజెన్సీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కరంకోసం కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తోందని, ప్రజలకు సేవలందిస్తున్న ఫలితంగానే గ్రామాల్లో సిపిఐని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. పోడు భూములకు పట్టాలు, సంక్షేమ పథకాల అమలుకోసం సిపిఐ నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. పూర్తిస్థాయిలో రైతులకు రైతు భరోసా అందించాలని, వరికి రావాల్సిన బోనస్ క్వింటాకు రూ.5వేలు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు ఎస్ కె ఫహీమ్, నేరెళ్ల రమేష్, నూనావత్ గోవిందు, దారావత్ శ్రీను, బానోత్ నెహ్రు, సాపావట్ రవి, జర్పుల ఉపేందర్, నూనావత్ చింటూ, బోడ రాములు, గుగులోత్ శ్రీను, సంపత్, బానోత్ పరుశరాం, శాపావత్ వినోద్, భీమా, నర్సింహా, భిక్కులాల్, బానోత్ రమేష్, మోహన్, బానోత్ బురో, సురేష్, మంగీలాల్, ఆదినారాయణ, యాకూబ్, ముత్తయ్య, బాలకృష్ణ, శంకర్, హరి, చిన్న, జగన్ మోహన్ దాస్, నూనావత్ రమేష్, లకావత్ కిషన్, శరత్ చంద్, బాలు, బోధ రాము, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# బాలుడుని ఆశీర్వదించిన మండల బిఆర్ఎస్ నాయకులు



**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామానికి చెందిన గోదా చక్రధర్, పోట్రూ ఊహ (లేటు) దంపతుల కుమారుడు (బాలుడు) ని చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆశీర్వదించారు. మంగళవారం గుర్రాయిగూడెం గ్రామానికి వెళ్ళి బాలుడు యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆ బాలుడుని నిండు మనసుతో ఆశీర్వదించారు. ఇటీవల కాన్పు సమయంలో బాలుడు కి జన్మనిచ్చి తల్లి ఊహ మృతి చెందిన విషయం తెలిసిందే.. దీంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. కాన్పు సమయంలో బాలుడికి ఆరోగ్య సమస్య రావడంతో ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించి ఇంటికి తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నేతలు బాలుడిని చూసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని బాబును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసి కొడగండ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు), గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, మండల రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు నరుకుల్ల వాసు, బెండలపాడు మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ బానోత్ బాలు, చంద్రుగొండ మండల రిపోర్టర్ ఎస్కే జాఫర్, మండల యువజన ప్రధాన కార్యదర్శి పోశం హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రేపు స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపికలు

## - తగిన ఏర్పాట్లు చేయాలని సూచించిన ఎంఈవో

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 17 - ప్రభాతవార్త:**



హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకై కొత్తగూడెం మండలంలో ఉన్న సకల పిడి, పిఈటిలతో మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో ప్రభుదయాళ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపిక కోసం చేపట్టవలసిన అంశాలు చేయవలసిన కార్యక్రమాల గురించి ఆయన వారికి వివరించారు. అనంతరం విద్యార్థుల ఎంపికకై చేపట్టు కార్యక్రమాల రూపకల్పన జరిగింది. ఈనెల 19న శ్రీరామచంద్ర స్కూల్ గ్రౌండ్ లో ఎంపిక కార్యక్రమం నిర్వహించనున్నారు. మండలంలో 4వ తరగతి చదువుతూ క్రీడల్లో ప్రాధాన్యత గల విద్యార్థులను తీసుకొని రావలెనని హెచ్ఎంలకు సూచించారు.

# మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన

**కొత్తగూడెం, జూన్ 17 - ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక బృందాల (ఎస్‌జీహెచ్) మహిళలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం సీ హెచ్ అనురాధ అన్నారు. మంగళవారం కొత్తగూడెం లోని పాత డీ ఆర్ డీ ఏ కార్యాలయంలో మహిళా సభ్యులకు పలు అంశాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెనియర్ అఫ్ ఇండియా ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న రైసింగ్ అండ్ యాక్సలెరేటింగ్ ఎంఎస్ఎంఇ పెర్ఫార్మెన్స్ లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఔత్సాహిక మహిళలకు పదిహేను రోజుల పాటు పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మెళుకువలు మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిర్వహించనున్నట్టు తెలిపారు. పరిశ్రమలకు రిజిస్ట్రేషన్, బ్యాంకుల ద్వారా ఋణ సహాయం కూడా ఇప్పించడం జరుగుతుందని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, అలీప్ కమిటీ సభ్యురాలు పద్మావతి, అన్నపూర్ణ , ప్రోగ్రామ్. కోఆర్డినేటర్ భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**- కొత్వాల ఆధ్వర్యంలో పాలాభిషేకం**

**పాల్వంచ టౌన్, జూన్ 17 - ప్రభాతవార్త:**

రైతును రాజుని చేసి, వ్యవసాయాన్ని పండుగ చేయటమే తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీసీబీ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వానాకాల రైతు భరోసా ద్వారా ఎకరానికి 6వేల రూపాయలు చొప్పున రైతులకు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం ప్రారంభించారు. అందులో భాగంగా సోమవారం రాత్రి నుండి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పైకం జమ అయిన సందర్భాన్ని పురస్కరించుకొని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, గృహ నిర్మాణ, శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో రైతు వేదిక ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రం లోని 71 లక్షల మంది రైతులకు 9 వేల కోట్ల రూ"లు రైతుభరోసా క్రింద రైతులకు పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ దే అన్నారు. రైతు క్షేమంగా ఉంటేనే రాజ్యం బాగుంటుందని అన్నారు. రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపి



కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న అధ్యక్షత వహించగా జిల్లా శిగితి సభ్యులు బాదర్ల జోషి, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మాలోత్ నందా నాయక్, మాజీ శిశిగిది మూడ్ ఉషారాణి, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, కాంగ్రెస్ నాయకులు శీజుశిరి ఆచార్యులు, కొండం పుల్లయ్య, కందుకూరి రాము, వాసుమల్ల సుందర్ రావు, గంధం నరసింహారావు, వై. వెంకటేశ్వర్లు, అలెక్స్, పాకాయలపాటి రోషయ్య చౌదరి, బానోత్ బాలాజీ, కామా చారి, కవిత అజ్మీరా రమేష్, తిప్పిరెడ్డి వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బొమ్ముకాని రాందాస్ నాయక్, బండపల్లి వెంకట నారాయణ, బాదర్ల నాగేశ్వరరావు, రాంకోటి, లక్ష్మణ్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శభాష్ జ్యోతి..

**- మీ అంగన్వాడి సేవలు చిరస్మరణీయం**

**- అంగన్వాడి సేవల పుస్తక ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్..**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 17 - ప్రభాతవార్త:**

దట్టమైన అడవి ప్రాంతంలో నివసిస్తున్న చత్తీస్గఢ్ వలస గోత్తి కోయల పిల్లల కోసం నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రం భద్రాద్రి జిల్లాకే ఆదర్శంగా నిలపడం ఎంతో ఆనందంగా ఉందని అందుకు నిబద్ధతతో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు జ్యోతి సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భద్రాద్రి జిల్లా పాత పాల్వంచలోని హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట ముగింపు ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఉపాధ్యాయుల పనితీరు ఎంతో నమ్మకమైనదని చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు చేర్పాలని సూచించారు. గట్టు మల్ల



ప్రాంతంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని చిన్నారుల ఆలనా పాలన చూస్తూ అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై నమ్మకం కలిగిస్తున్న ఉపాధ్యాయురాలు బానోతు జ్యోతి చేస్తున్న కృషి కి నిదర్శనంగా తాను నిర్వహిస్తున్న పనుల పట్ల ఒక పుస్తక రూపంలో దాల్చి ప్రతి ఉపాధ్యాయురాలకు ఆదర్శంగా నిలవడం స్ఫూర్తిదాయకం అన్నారు. రానున్న రోజుల్లో గట్టుమల్ల ప్రాంతంలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రం భద్రాద్రి జిల్లాకే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ స్వర్ణలత లెనిన, సిడిపిఒ లక్ష్మీప్రసన్న సూపర్వైజర్లు అంగనవాడి ఉపాధ్యాయురాళ్ళు డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా...

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, జూన్ 17 - ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమం తొలిదశ ఉద్య మకారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో 1969 తెలంగాణ ఉద్యమ రథసారధుల సమ్మేళనం" జరిగింది. ఈ కార్యక్రమంలో 1969 తెలంగాణ తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో పాల్గొన్న పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ఉద్యమకారులను అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కు 1969 తెలంగాణ ఉద్యమం కొత్తగూడెం పట్టణంలో ప్రారంభమైందని ఆనాటి ఉద్యమమే మలిదశలో ఉవ్వెత్తున ఎగిసి రాష్ట్ర సాధనకు తోడ్పడిందని అన్నారు. తొలి దశ ఉద్యమంలో కొత్తగూడెంకు చెందిన ఇద్దరు ఉద్యమకారులు మరణించారు. మలిదశ ఉద్యమంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది అసువులు బాసారని తెలిపారు. ఆనాటి ఉద్యమకారులను, వారి కుటుంబాలను గత తెలంగాణ ప్రభుత్వం



విస్మరించిందని విమర్శించారు. ఉద్యమ కారులు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, భారతీయ కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గొల్లపల్లి దయానంద్, ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి, 1969 తెలంగాణ ఉద్యమ నాయకులు వి.శాంతిరాం, పలివేల సాంబశివరావు, ఎస్.నరసయ్య ఎం.డి.రసూల్, శ్రావణ బోయిన నరసయ్య, జొన్నలగడ్డ కనకరాజు, గోపీచంద్, గుండా నరేందర్ రావు, లక్ష్మీనారాయణ, ఎండి రషీద్, మల్లెల రామనాథం, చింతలచెరువు గిరోష్మ, సృజని గౌడ్, డి.లావణ్య, బి. గాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30 వరకు గ్రామాల్లో దార్త్ అభా జన్భాగిదారి అభయాన్ కార్యక్రమాలు

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 17 - ప్రభాతవార్త:**

ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఐదు గ్రామాల్లో దార్త్ అబా జన్భాగీదారి అభయాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపుల్లో ఆధార్ కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కేసీ జనధన్ అకౌంట్స్, కుల ధృవీకరణ పత్రాలు, కిసాన్ సమృద్ధి యోజన , మాతృ వందనం, ఓటర్ గుర్తింపు కార్డులు, ఎఫ్ఆర్ఏ పట్టాలు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ జాబ్ కార్డులు ఎవరికైతే ఈ ఆవాస గ్రామాల్లో ఏకపోతే షెడ్యూల్లోని సూచన ప్రకారంగా ఆ గ్రామాల్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. 23వ తేదీన చింతవర్రె, చీమలగుంపు, మైలారం వారికి మైలారం గ్రామంలో, 24వ తేదీన చింతవర్రె, మైలారం, చీమలగుంపు వారికి మైలారంలో, చింతపెంటిగూడెం వారికి బంగారుచెలకలో 26వ తేదీన, గొల్లగూడెం వారికి రేగళ్లలో 28వ తేదీన కూనారం వారికి అనిశెట్టిపల్లి పంచాయతీ కార్యాలయంలో 20వ తేదీన క్యాంపులు ఉంటాయని తెలిపారు.




# కార్పొరేట్, ప్రైవేటు విద్య సంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలి..

**పాల్వంచ టౌన్, జూన్ 17 - ప్రభాతవార్త:**



కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల ఫీజు దోపిడీ ని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్మ అజిత్ డిమాండ్ చేశారు. ఫీజు దోపిడీని అరికట్టాలినీ, విద్యాసంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలినీ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలినీ డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంఈవో శ్రీరామ్ మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు అజిత్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున ప్రారంభమైనందున ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి తక్షణమే పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో విద్యార్థులకు అందజేయాలని డిమాండ్ చేశారు. పాల్వంచలో విచ్చలవిడిగా వెలసిన కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులును విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, విద్యా హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేయడమే కాక విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ మొత్తం తమ దగ్గరే కొనాలని షరతులు పెడుతున్నారని వాటిని తమ ఇష్టానుసారంగా అధిక రేట్లకు అమ్ముతున్నారని తక్షణమే ఈ అమ్మకాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు ఏఐఎస్ఎఫ్ సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల సృజన్, వెంకటేష్, చందూలాల్, రాజు, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ వర్గాల ప్రజల మన్ననలు పొందిన కలెక్టర్: కొత్వాల

**పాల్వంచ, జూన్ 17 - ప్రభాతవార్త:**



భద్రాద్రి జిల్లా కలెక్టర్ గా జితే ష్ వి పాటిల్ అన్నీ వర్గాల ప్రజల మన్ననలు పొందారని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా సంవత్సరం పూర్తి అయినా సందర్భంగా కొత్వాల కలెక్టర్ ను శాలువా కప్పి సన్మానించి, అభినందించారు. అంగన్వాడీ వారోత్సవాలు సందర్భంగా పాతపాల్వంచ వచ్చిన కలెక్టర్ ను కొత్వాల కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న కలెక్టర్ అభినందనీయులని, జిల్లా అధికార యంత్రాంగం కూడా కలెక్టర్ కు సంపూర్ణంగా సహకరిస్తున్నారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమం లో కందుకూరి రాము, వై. వెంకటేశ్వర్లు, వాసుమల్ల సుందర్ రావు, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి
- అత్యవసర సేవలకు హెలికాప్టర్
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, జూన్ 17 – ప్రభాతవార్త:

గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి వరదలపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రతి అధికారి వాహనంలో లైఫ్ జాకెట్లు,టార్చి లైటు, తాడు, హ్యాండ్ మైకు, అందుబాటులో ఉండాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్ల, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న మూడు నెలల వరకు అనగా అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. వరద యొక్క సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు.

అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర సేవలు కొరకు మొబైల్ సెట్లు వినియోగించేందుకు సెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. గోదావరికి పై నుండి వచ్చే వరద సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని చెప్పారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు విషయంలో ప్రాధాన్యతలను తెలియచేయడంతో పాటు ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. కిన్నెరసాని వంటి ప్రాజెక్టులు గేట్లు ఎత్తు సమయంలో ప్రభావిత ప్రాంతాలకు ముందస్తుగా తెలియజేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారాన్ని తయారు చేసేందుకు వంట చేసే సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు చేయు విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూము ఏర్పాటుతో పాటు మండల, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదల సమయంలో గర్భిణి మహిళలు ఇబ్బందులు. పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడీ క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.

వైద్య శాఖ 108 అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని,సిబ్బందికి ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యం పై శిక్షణ నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.వరదల సమయంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా బారికేడింగ్ చేయాలని చెప్పారు. వాగులు దాటించడం వల్ల ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల సమయంలో అత్యవసర వైద్యసేవలకు అంతరాయం లేకుండా మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పాము, తేలు కాటు వంటి విష జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, వ్యాక్సిన్ అందక ఎటువంటి ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులకు తెలిపారు . సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు జాబితా అందుబాటులో ఉంచాలని చెప్పారు. వర్షాకాలంలో పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయు కార్యక్రమాలను చేపట్టాలని పశుసంర్ధక అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో పశువులు ప్రమాదాలకు గురి కాకుండా వాటిని పెద్ద తాడుతో కట్టివేసించాలని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లయింగ్ ఏరియాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రెయిన్లు పరిశు భ్ర పరచడం, డ్రైయిన్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్సు, అశోక్ నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లను అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రెయిన్లను పరిశుభ్రం చేయాలని చెప్పారు. నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న ప్రాజెక్టులు వాటి యొక్క గేట్ల మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని, వాటి యొక్క పనితీరును పరిశీలించి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని బ్లీచింగ్, సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని చెప్పారు. మంచినీరు సఫరాకు ఇబ్బంది రాకుండా చూడాలని నీటి వనరులు ముంపుకు గురైతే మంచినీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రత్యామ్నయ చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. 73 అడుగులు గోదావరి వరదలు వచ్చినప్పటికీ ఎదుర్కొనే విధంగా అధికారులు తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ అధికారులు తమ పరిధిలోని లోవర్ బ్రిడ్జిలను గుర్తించి ప్రణాళికలు అందించాలని ఆదేశించారు. అన్ని లో లెవెల్ బ్రిడ్జిలు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆగస్టు 15 లోపు తూర్పాక హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పరిధిలోని మంజూరు అయిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నీటిపారుదల శాఖ అధికారులు కెనాల్, ప్రాజెక్టుల వద్ద సుబాబులు మరియు సిస్సు మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. అధికారులందరూ కార్య స్థానం విడిచి వెళ్లరాదని క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.విధి నిర్వహణలో అలసత్వం వలన ఏ ఒక్క ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారుల పైన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

అనంతరం ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ.. ధర్తీధన్ భాగీదారీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గిరిజనులకు ఆధార్ కార్డ్ నమోదులు మరియు నవీకరణలు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ జారీ, జన్ ధన్ బ్యాంక్ ఖాతాలు తెరవడం, శిలీకిసాన్ యోజన నమోదులు, పెన్షన్ పథకాల నమోదులు, స్కాలర్‌షిప్‌లు, బీమా పథకాలు, నైపుణ్య శిక్షణ, జీవనోపాధి కార్యక్రమాల నమోదు వంటి కీలకమైన ప్రభుత్వ సేవలను పొందేందుకు గ్రామం మరియు నివాస శిబిరాలను 15 రోజులపాటు నిర్వహించాలన్నారు. ఈ శిబిరాల ద్వారా అర్హత కలిగిన ఏ ఒక్క గిరిజన కుటుంబాన్ని వదిలిపెట్టకుండా అందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, అన్ని శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

బోనకల్, ప్రభాతవార్త :




స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం మండలంలోని 33 ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన నోటు పుస్తకాలను ఎంఈఓ దామాల పుల్లయ్య ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం, పాఠ్యపుస్తకాలు యూనిఫాం పంపిణీ తో పాటు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. గ్రామాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రామేవతల ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. నాలుగవ తరగతిలో క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 19వ తేదీన జానకిపురం ఉన్నత పాఠశాలకు రావాలని అక్కడ ఎంపికలు జరగనున్నట్లు తెలిపారు.

## సంక్షేమ బోర్డు కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం

- ఉచిత బస్సు పథకంతో నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి
- ఏఐటీయూసీలో 30 మంది కార్మికులు చేరిక




కొత్తగూడెం టౌన్, జూన్ 17 – ప్రభాతవార్త:

రవాణారంగలో పనిచేస్తున్న కార్మికులు సంక్షేమ బోర్డు ఏర్పాటుకోసం కేంద్రంపై పోరాడాలాలి ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో సోమవారం జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా పట్టణంలోని పలు అడ్డాలకు చెందిన 30 మంది కార్మికులు రామ్మూర్తి, సమ్మయ్య, రవి, రమేష్, వెంకటేష్, ప్రసాద్ తదితరుల నేతృత్వంలో ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్లో చేరారు. వీరికి యూనియన్ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలోని ఉచిత బస్సు సౌకర్యంతో రాష్ట్ర వ్యాపితంగా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయి ఇబ్బందులకు గురి అవుతున్నారని, వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆటో కార్మికులకు ఈ చలాన్ల నుంచి మినహాయింపు ఇవ్వాలని, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెడ్డాడు నగేష్, నాయకులు బత్తుల సత్యనారాయణ, మర్రి కృష్ణ, ఆఫ్జల్, పాషా, ఆరేల్లి శ్రీను, బాబు జానీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుంగిన ముత్యాలంపాడు వంతెన

**-కాంట్రాక్టర్ నిర్లక్ష్యం... అధికారుల పర్యవేక్షణా లోపం**

**-కోట్లలో ప్రజాధనం వృధా**



**ములకలపల్లి, జూన్ 17, ప్రభాతవార్త :** అధికారులు పర్యవేక్షణా లోపం... కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో హైలెవల్ వంతెన మధ్యలో కుంగి ప్రమాదకరంగా మారింది. వర్షాకాలంలో గిరిజన గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఐటీడీఏ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎఫ్ నిధులు రూ.5.25కోట్ల అంచనాతో నిర్మించిన హైలెవల్ వంతెన నిర్మించిన మూడునాళ్లకే కుంగడంతో ఈ ప్రాంతవాసులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. మండల పరిధిలోని ముత్యాలంపాడు సమీపంలో ముత్యాలంపాడు, జిన్నెలగూడెం, రాచన్నగూడెం, రాచన్నపేట, పాత జిన్నెలగూడెం, మోటుగూడెం గ్రామ గిరిజన ప్రజల సౌకర్యార్థం వంతెన ఏర్పాటు చేసినప్పటికీ వంతెన నిర్మాణంలో మాత్రం నాణ్యత పాటించలేదని స్పష్టంగా కనిపిస్తోంది. వంతెన నిర్మించిన కొద్దికాలానికే పిల్లర్ వద్ద కుంగిపోవడంతో మరోసారి దీనికి మరమ్మతులు చేయడం పట్ల వాహనదారులు, ఈ ప్రాంత ప్రజలు గుత్తేదారు నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు.



**మరోసారి మరమ్మతులతో ప్రభుత్వ ధనం వృధా..**

వంతెన కుంగిపోవడంతో అధికారులు గుత్తేదారుతో మరోసారి వంతెన కుంగిపోయిన ప్రాంతంలో మరమ్మతులు చేపట్టడంతో ప్రభుత్వ ధనం వృధా అవుతుందని మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలు వెచ్చించి హైలెవల్ వంతెనను నిర్మించినప్పటికీ గుత్తేదారు అలసత్వం, నిర్లక్ష్యంతో నాసిరకంగా నిర్మాణం చేపట్టడంతో ఈ వంతెన కుంగిపోయిందని, మళ్లీ ఇప్పుడు సంబంధిత శాఖ అధికారులు కుంగిపోయిన ప్రదేశంలో మరమ్మతులు చేపడుతుండటంతో ప్రజాధనం వృధా అవుతుందని దీనికి బాధ్యులు ఎవరంటూ ఈ ప్రాంత వాసులు ప్రశ్నిస్తున్నారు. ఆనాడు వంతెన నిర్మాణం చేపట్టిన గుత్తేదారుని బాధ్యుడిని చేస్తూ పర్యవేక్షణ చేయని అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అసలే వర్షాకాలం కావడంతో వర్షాలు పడేనాటికి కుంగిపోయిన వంతెన మరమ్మతులు పూర్తిచేసి ఈసారైనా నాణ్యతతో పనులు చేపట్టేలా అధికారులు చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ఐటీడీఏ ఏఈ ఏమన్నారంటే...**

ముత్యాలంపాడు వద్ద వంతెన కుంగిన విషయంపై ఖిప్రభాతవార్తఖి ఐటీడీఏ ఏఈ సుబ్బరాజును వివరణ కోరగా వంతెన కుంగిపోలేదని, సెంట్రింగ్లో వెల్డింగ్ వదిలేయడం తో లేయర్ బయటకి వచ్చిందని... దానికి మరమ్మతులు చేపడుతున్నట్లు వివరణ ఇచ్చారు.

# ఒలింపిక్ డే రన్ టి షర్టులు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**కొత్తగూడెం, జూన్ 17 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్వర్యంలో ఈ నెల 23వ తేదీ అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భముగా భద్రాద్రి కొత్తగుడెం జిల్లాలో జరిగే ఒలింపిక్ డే రన్ టి షర్టులను జిల్లా కలెక్టరు జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భముగా అయన మాట్లడుతూ... ఒలింపిక్ క్రీడలలో దేశం తరపున ఫల్గుని పతకం గెలుపొందడం క్రీడాకారుని అంతిమ లక్యం అని అటువంటి ఒలింపిక్ క్రీడల ప్రాధాన్యతను ఒలింపిక్ డే రన్ నిర్వహణ ద్వరా జిల్లాలో బాలబాలికలను క్రీడల వైపు ప్రోత్స హించాలని నిర్వాహుకులను కోరారు. ఈ సందర్భముగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ షేక్ సాబీర్ పాషా మాట్లాడుతూ... ఈ రన్ 18 వ తేదీ పాల్వంచ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ నుండి కొత్తగుడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఒలింపిక్ క్రీడాజ్యోతి ని వెలిగించి ఒలింపిక్ డే రన్ ప్రారంభిస్తారని, 19 వతేది అశ్వారావుపేట, 20వ తేదీన భద్రాచలం, 21వ తేదీ మణుగురు, 22వ తేదీన ఇల్లేందు, 23వ తేదీ కొత్తగుడెంలో ముగిస్తుందని తెలిపారు .జిల్లా క్రీడల అధికారి ఎం .పరమధామరెడ్డి మాట్లాడుతూ... ఈ ఒలింపిక్ రన్ నిర్వహణలో తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు .ఈ కార్యక్రములో జిల్లా ఒలింపిక్ డే రన్ వర్కింగ్ ప్రెశిడెంట్ వై .వెంకటేశ్వర్లు ,ఛైర్మన్ కె.మహిధర్ ,ప్రధాన కార్యదర్శి ఈ.శ్రీదర్ ,జాయంట్ సెక్రటరి పి .నాగేందర్ ,జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెశిడెంట్ మంజులాల్ ,కార్యదర్శి నాగలక్ష్మి ,జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరి వాసిరెడ్డి నరేశ్, అంతర్జాతీయ క్రీడాకారిణి సింధు తపస్విని పాల్గున్నారు.

# చిమ్మ చీకట్లో సిమ్లా తండా వాసులు

**-వారం రోజులుగా కరెంటు లేక కష్టాలు**

**-కనికరం చూపని కరెంటు, రైల్వే అధికారులు**

**-కనీసం త్రాగునీరు కోసం గ్రామపంచాయతీని కోరితే ఛీ పో అంటున్నారు అంటూ కన్నీరు పెట్టుకుంటున్న బాధితుడు**


**-బ్రతికి ఉండగానే నరకం చూపిస్తున్న అధికారులు**

**-కలెక్టర్ సారు మీరైనా కనికరించండి అంటూ బాధితుడు రోదన**

**చంద్రుగొండ ప్రభాతవార్త :** అరగంట కరెంటు పోతేనే ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతుంటాం అలాంటిది గత పది రోజుల నుండి కరెంటు ఎట్లా ఉంటుందో తెలియక అల్లాడుతూ చిమ్మ చీకట్లో సిమ్లా తండా వాసులు అల్లాడిపోతున్న బాధితులు . అధికారులకు చెప్తున్న ఒకరిపై మరొకరు పెట్టుకుంటూ ముఖం



చాటేస్తున్నారు కనీసం త్రాగునీరు అయినా ఏర్పాటు చేయాలని గ్రామంలో ఉన్న మంచినీటి బోరుని మరమ్మతులు చేయించాలని గ్రామపంచాయతీని కోరగా ఛీ పోండి .... అక్కడ అసలు సిమ్లా తండానే లేదు అంటూ అవహేళన చేస్తూ కటికి చీకట్లో దోమలతో జీవన సాగిస్తున్న సిమ్లా తండా దీనగాథపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం . చంద్రుగొండ మండలం తుంగారం గ్రామపంచాయతీ లో సిమ్లా తండా గ్రామం లో 15 కుటుంబాలు నివసించేవారు కొత్తగూడెం నుండి సత్తుపల్లి వరకు నిర్మించిన రైల్వే పనుల్లో రైల్ ట్రాక్ గ్రామం మధ్యలో నుండి పోవడంతో రైల్వే అధికారులు ఇండ్లు కోల్పోతున్న వారికి ప్యాకేజ్ ద్వారా నష్టపరిహారం చెల్లించి అక్కడి నుండి కాళీ చేయించినారు అందులో ఓ రెండు మూడు కుటుంబాల వారికి నష్టపరిహారం ప్యాకేజ్ రాకపోవడంతో ప్యాకేజీ వచ్చే వరకు అక్కడే జీవనం సాగిస్తున్నారు రైల్ ట్రాక్ పనుల్లో భాగంగా అండర్ బ్రిడ్జి నిర్మించినారు ఆ క్రమంలో ఆ గ్రామానికి విద్యుత్ వైర్లు అండర్ గ్రౌండ్ ద్వారా విద్యుత్తును అందించారు. రైల్వే అధికారులు ఎర్త్ వర్క్ చేస్తున్న క్రమంలో విద్యుత్ వైర్లు మరమ్మతులకు గురి కావడంతో ఆ గ్రామానికి విద్యుత్ నిలిచిపోయింది దీంతో కొద్ది రోజులు చూసిన విద్యుత్ అధికారులు అనాధికారికంగా గ్రామకి విద్యుత్ సరఫరా చేసే క్రమంలో రైల్వే అండర్ బ్రిడ్జి పై గోడమీద నుండి విద్యుత్ వైర్లు వేసి గ్రామానికి విద్యుత్ అందించారు అంతవరకు బాగానే ఉన్న గత పది రోజుల క్రితం అర్ధరాత్రి వచ్చిన గాలి బీభత్సా నికి అండర్ బ్రిడ్జి గోడ మీద ఉన్న విద్యుత్ వైర్లు గాలికి తెగి ట్రైన్ కి ఐ వోల్టేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్న వైర్లపై ఈ వైర్లు తెగి పడిపోవడంతో ట్రైన్ కు సరపర అవుతున్న వైర్లు తెగిపోవడంతో



పాటు సిమ్లా తండ గ్రామం గృహ లో టీవీ ఫ్రిజ్జులు తో పాటు మరికొన్ని ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ వస్తువులు కాలిపోయి నాయి ఉదయాన్నే రైల్వే అధికారులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా సిమ్లా తండా కు పోయే విద్యుత్ వైర్లు తెగి పడటం వల్లనే ఐ వోల్టేజ్ సరఫరా అవుతున్న వైర్లు తెగిపడ్డాయని విద్యుత్ అధికారులు పిలిపించి అనుమతులు లేకుండా ఎలా వైర్లు అమీర్చారు అంటూ అందుకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి జరిమానా విధించినట్లు సమాచారం దీంతో విద్యుత్ అధికారులు మీకు కరెంటు ఇచ్చే ప్రసక్తే లేదు రైల్వే అధికారుల నుండి అనుమతులతో పాటు అండర్ గ్రౌండ్ నుండి ఇచ్చిన పాత వైర్లు ద్వారానే కరెంటు ఇస్తాం అందుకు అవసరమైన విద్యుత్ వైర్లను ఏర్పాటు చేస్తేనే కరెంటు పున ప్రారంభిస్తామని అప్పటివరకు కరెంట్ ఇచ్చేది లేదని విద్యుత్తును నిలిపివేశారు గత పది రోజుల నుండి ఆ ఇరు కుటుంబాల బాధితులు కరెంటు లేక నరకయాతన పడుచున్నారు కనబడిన వారి నెల కరెంటు ఇప్పించాలని



వేడుకుంటున్నారు రైల్వే అధికారులను అడిగితే విద్యుత్ అధికారులను అడిగి వేయించుకోండి అంటున్నారు విద్యుత్ అధికారులను అడిగితే రైల్వే అధికారుల నుండి అనుమతులు ఇస్తేనే విద్యుత్ ఇస్తామని తెగేసి చెప్పడంతో అటు ప్యాకేజీ రాక ఇటు ఇంటిని కాలి చేయలేక చిమ్మ చీకట్లోనే నరకయాతన అనుభవిస్తున్నామని బతికుండగానే నరకం అంటే ఏందో అధికారులు చూపుతున్నారని కన్నీటి పర్యంతమైనరు కలెక్టర్ సార్ మీరైనా కనికరించి తమ కరెంట్ కష్టాలను తీర్చాలని వేడుకున్నారు ఇదే విషయంపై విద్యుత్ అధికారులను వివరణ కోరగా కరెంటు లేని మాట వాస్తవమే కానీ కరెంటు ఆ గ్రామానికి ఇవ్వాలి అంటే రైల్వే అధికారుల నుండి లిఖితపూర్వకంగా అనుమతులు ఇస్తేనే కరెంటు కల్పిస్తామని తెలిపారు ఇదే విషయంపై రైల్వే అధికారులు ఆరా తీయగా మా దగ్గరికి అనుమతులకే విద్యుత్ రాలేదు వస్తే కదా ఇచ్చేది అంటూ సమాధానం ఏ ఈ వివరణ ఇచ్చారు

# అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయి వసతులతో అభివృద్ధి

**- చిన్నారులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ చేసిన కలెక్టర్**

**పాల్వంచ టౌన్, జూన్ 17 – ప్రభాతవార్త:**



పాత పాల్వంచలోని మండల ప్రాథమిక పాఠశాలల లోని అంగన్వాడీ కేంద్రంలో "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దబడి జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ, త్రాగునీటి , మరుగుదొడ్లు వంటి మౌలిక



సదుపాయాలు కల్పిం చడం జరిగిందన్నారు.పిల్లలకు అవసరమైన ఆహారం, విద్య, ఆటపాటల వాతావరణం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అన్నింటిని సమగ్రమైన విధంగా అందిస్తున్నారు అని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో అనుభవజ్ఞులైన టీచర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, వారు చిన్నారుల మానసిక, భౌతిక అభివృద్ధికి తగిన తరగతులు నిర్వహిస్తున్నారని వివరించారు.తల్లిదండ్రులందరు చిన్నారులను ఖరీదైన ప్రైవేటు పాఠశాలలలో చేర్పించి ఆర్థిక భారాన్ని మోసుకోవడం అవసరం లేదు అని,అంగన్వాడీ కేంద్రాల్లోనే ఆధునిక వసతులతో కూడిన విద్యాబోధన అందుబాటులో ఉంది. ముందు అంగన్వాడీలలో చేర్పించి, తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి. ఇవే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయి" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, మహిళా శిశు, వయోవృద్ధులు, దివ్యంగుల శాఖ అధికారి స్వర్ణలత లేనినా, ఐసిడిఎస్ పిడి ,సిడిపిఓ సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు, పిల్లల,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మీ భవిష్యత్తు ప్రపంచానికి దిక్సూచి కావాలి

**- కాటేపల్లి నవీన్ బాబు**

**- ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో అట్టహాసంగా ఫేర్‌వెల్ వేడుకలు**






ఖమ్మం విద్యా విభాగం జూన్ 17, ప్రభాతవార్త:

ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో శనివారం బీటెక్ చివరి సంవత్సర విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్లు, అధ్యాపకులు , అవుట్‌గోయింగ్ విద్యార్థులు అందరూ పాల్గొని ఆనందంగా ఈ ప్రత్యేక రోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ.. ఈ రోజు మీరు విద్యా జీవితంలో ఒక ముఖ్యమైన అంకాన్ని ముగించి కొత్త ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారని. కళాశాల లో మీరు గడిపిన ఈ నాలుగు సంవత్సరాలు కేవలం పాఠశాల చదువు మాత్రమే కాదు, జీవన పాఠాలు నేర్చుకునే గొప్ప కాలం కూడా,మీరు సాధించిన విజయం, మీరు చూపిన శ్రద్ధ, సమర్పణ మనకు గర్వకారణం. భవిష్యత్‌లో మీరు ఎలాంటి రంగంలోకి వెళ్లినా, నిజాయితీ, క్రమశిక్షణ, కష్టపడే తత్వం తో ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానని తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్ మాట్లాడుతూ ఫేర్‌వెల్ అనేది ఓ వీడ్కోలు మాత్రమే కాదు, ఇది ఓ కొత్త అధ్యాయం ప్రారంభానికి సూచికని, మీరు విద్యార్థులుగా వచ్చిన ఈ స్థలాన్ని ఇప్పుడు తార్కిక, బాధ్యతాయుత పౌరులుగా వదిలిపెడుతున్నారు. ఈ ప్రయాణంలో మీరు నేర్చుకున్న విలువలు, నైతికతలు మీ భవిష్యత్తును నిర్మించడంలో తోడ్పడతాయని నమ్ముతున్నానని,జీవితంలో ఎదిగే ప్రతి మెట్టు మీకు సంతోషాన్ని, సంతృప్తిని, విజయం తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ మీరు ఎక్కడ ఉన్నా, కళాశాలను ను గుర్తు చేసుకుంటూ, మంచి పనులు చేస్తూ ఎదుగుతూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులకు వేతనాల పంపిణీలో జాప్యం

**- సుమారు కోటి రూపాయలకు పైగా బకాయిలు**

**- వేతనాలు అందక ఉపాధి హామీ కూలీల ఇక్కట్లు**

**- 9 వారాలుగా కూలీల నిరీక్షణ**

**- పర్యవేక్షించే ఉద్యోగులకు సైతం మూడు నెలల వేతనాలు పెండింగ్**



కారేపల్లి జూలై 17 ప్రభాతవార్త :



ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు పనులు పూర్తయి నెలలు దాటుతున్న వేతనాలు చెల్లింపుల్లో ఆలస్యం అవుతుండడంతో అనేక మంది కూలీలు నిరీక్షిస్తున్న తీరు .ఇది ఇలా ఉంటే ఉపాధి హామీలో పనిచేసే ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. విధులు నిర్వహిస్తున్న సకాలంలో వేతనాలు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు వాపోతున్నారు. ప్రతినెల ఈఎంఐ చెల్లించుకుని ఉద్యోగుల పరిస్థితి వర్ణనాతీతం. వివరాల్లోకి వెళ్తే సింగరేణి మండలం 41 గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల కాలంలో చేపట్టిన ఉపాధి హామీ పనులు పూర్తయ్యాయి. ఇప్పటివరకు 8 వేల కుటుంబాలు 13 వేల పది దినాలు పూర్తి చేశారు. రోజువారి ఉపాధి హామీ కూలీలకు 272 రూపాయల 20 పైసలు వేతనం లభించనుంది. మండలంలో ఐదుగురు టెక్నికల్ అసిస్టెంట్లు 18మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. ఉపాధి హామీ పనుల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఈ సిబ్బందికి సకాలంలో వేతనాలు అందకపోవడంతో వారు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారుఈ సంవత్సరం మూడు లక్షల 52వేల పని దినాలను ఉద్దేశించగా ఇప్పటివరకు రెండు లక్షల 30000 పని దినాలు ఉపాధి హామీ కూలీలకు కల్పించారు. ప్రారంభంలో ఏప్రిల్ మొదటి వారంలో ఒక వారం వేతనాలు పడగా నేటికీ 9 వారాలు దాటుతున్న కూలీలకు మాత్రం వేతనాలు చెల్లించలేదు. ప్రధానంగా చెరువుల పూడిక తీత కందకాల త్రవ్వకాలతో పాటు రహదారుల ఫార్మేషన్ చేపట్టారు .ఎండను లెక్క చేయకుండా.. పనికి వెళ్తే ఎంతో కొంత ఆసరాగా ఉంటుందనే ఆలోచనతో ఉపాధి హామీ కూలీలు ఉదయం లేచి.. గడ్డపార, పార చేత పట్టుకొని.. పనులకు వెళ్తుంటారు. ఏ రోజుకు ఆ రోజు డబ్బులు మాత్రం ప్రభుత్వం ఇవ్వదు.. 15 రోజులు లేదా నెల రోజులకు ఒక వారం చేసిన పనికి మాత్రమే డబ్బులను వారి ఖాతాల్లో జమ చేస్తుంది. అయితే ఇలా నెలల తరబడి కూలీ డబ్బులు అందక అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అప్పులు చేసి.. పూట గడవక అవస్థలు పడుతున్న వారి ఆవేదన అంతా ఇంతా కాదు. వీరితో పాటు.. సిబ్బంది ఇబ్బందులు కూడా వర్ణణాతీతం. ఏపీఓ కోటేశ్వరరావును వివరణ అడగ్గా కొన్ని వారాలుగా ఉపాధి హామీ కూలీల వేతనాలు బ్యాంక్ అకౌంట్లో జమ కాలేదని తెలిపారు. ఈ సంవత్సరం నిర్దేశించిన టార్గెట్ కు అనుగుణంగానే పనులు జరిగాయన్నారు. మండలానికి నిర్దేశించిన లక్ష్యాన్ని రాబోయే రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు..పెండింగ్ లో ఉన్న కూలీల వేతనాలను చెల్లించడంతోపాటు గతంలో మాదిరిగా వివిధ అలయన్స్ లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం

**- రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

కామేపల్లి, జూన్ 17 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహి స్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపా ల్ రెడ్డి అన్నారు.మంగళవారం కామేపల్లి మండలం బాసిత్ నగర్,జాస్తిపల్లి గ్రామాల్లో నిర్వ హించిన రెవెన్యూ సదస్సుల లో గోపాల్ రెడ్డి పాల్గొని ప్రసం గించారు.ఏళ్ల నాటి భూ సమ స్యలు కూడా ఈ సదస్సులలో పరిష్కారం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు సక్రు నాయక్,విజయ, రెవిన్యూ సిబ్బంది, రైతులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,నాయ కులు తోటకూరి శివయ్య, దేవుళ్ళ రామకృష్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## అనాథ శవానికి అంత్యయ క్రియలు

**- మానవత్వం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్**

ఖమ్మం జూన్ 17, ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ఏరియాలో మంగళవారం భిక్షాటన చేస్తూ 70 ఏళ్ల కురువృద్ధుడు మృతి చెందాడు. స్థానికులు బాలు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ చెరుకుపల్లి బాలు కు మృతి విషయం సమాచారం ఇచ్చారు. స్థానికుల అభ్యర్థన మేరకు చారిటబుల్ ట్రస్ట్ బృందం ఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి ప్రకాష్ నగర్ వైకుంఠ దామంలో వారి స్వంత ఖర్చులు వెచ్చించి ఉచితంగా అంత్యయక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. అంత్యక్రియలు నిర్వహించిన వారిలో ట్రస్ట్ సభ్యులు సిహెచ్.ప్రవళిక, పి.వేణు, కె.సైదులు, సీతారాములు, కె.కాశయ్య, పడిశాల వీరస్వామి, గట్టి కొండ చుక్కయ్య ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రాసన

**- పాల్గొన్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి**



ఖమ్మం కార్పొరేషన్ జూన్ 17 ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46 డివిజన్ పరిధిజూబ్లీపురలోని అంగన్ వాడి కేంద్రాలలో మంగళవారం సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడి సిబ్బంది సహకరిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సంస్కారం మరియు ఆహారపు అలవాట్లు మిగతా పోషణ సంబంధిత విషయాలు నేర్పబడతాయి. కావున పిల్లలని అంగన్వాడి కేంద్రాలకు పంపడం ద్వారా వారి భవిష్యత్తు కు బంగారు మాటలు వేసినట్లు అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నాగలక్ష్మి సంధ్య, హెల్పర్స్ సత్యవతి జయలక్ష్మి స్థానిక మహిళలు చిట్టూరి శారద, కేమిడి గీత, మాధవి, గంగ దారి, తాదూరి వరలక్ష్మి శనిగరం అలి వేలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యతోనే యువతకు మెరుగైన ఉద్యోగావకాశాలు

**- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17 ః**

సాంకేతిక విద్యతోనే యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లబిస్తాయని, ప్రభుత్వ ఐటీఐలు ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి సరైన మార్గాలని మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలులో ఐటీఐ ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సంవత్సరం ఐటీఐ ప్రవేశాలను ప్రోత్సహించేందుకు విస్తృత ప్రచారాలు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఐటీఐలలో అందుబాటులో ఉన్న వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్సుల వివరాలను విద్యార్థులకు తెలియజేస్తున్నామని, పదవ తరగతి



పూర్తిచేసుకున్న విద్యార్థులు ఐటీఐలో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ టీవో జి.రవి, ఏటీవో నర్సయ్య, జి.రాజేందర్, కె.పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా... చిన్నారులకు ఎస్‌ఏఆర్ అకాడమీ క్రికెట్‌మ్యాచ్





**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17 ః**

మణుగూరు పట్టణంలోని ఎస్‌ఏఆర్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్‌లో భాగంగా చిన్నారులకు క్రికెట్‌మ్యాచ్ నిర్వహించారు. ఈ క్రికెట్ మ్యాచ్‌లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రికెట్ మ్యాచ్‌ను ఎస్‌ఏఆర్ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు సోలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమ్మర్‌క్యాంపు ముగింపు సందర్భంగా జూనియర్, సీనియర్ విభాగాల్లోని పిల్లలకు క్రికెట్‌మ్యాచ్ నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ, మణుగూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పిండిగ వెంకట్, మార్తి శ్రీనివాస్, రైసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల పట్ల ఆత్మీయతను చూపాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్**

**కొత్తగూడెం లీగల్, జూన్ 17 - ప్రభాతవార్త:**




వృద్ధుల పట్ల ఆత్మీయతను చూపాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. మంగళవారం రైటర్ బస్తి కొత్తగూడెంలో ఉన్న శ్రీసత్య సాయి అనాథ వృద్ధాశ్రమంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ సందర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్యం శాపం కాదని వృద్ధులు తమ జ్ఞానం అనుభవంతో మన సమాజాన్ని సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి కుమారులు పైన ఉంటుందని, వారి పోషణను చూడకుండా నిరాధారణకు గురి చేసినట్లయితే సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ యాక్ట్ ప్రకారం ఆర్డీవో కోర్టులో దరఖాస్తును ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ మలిదశలో వారు కోరుకునేది చిన్న పలకరింపు మరియు ఆత్మీయత అని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగ పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.



# నేడు బీఆర్‌ఎస్ ధర్నా

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17 ః**




నేడు బీఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆపార్టీ మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్‌లు తెలిపారు. వారు మంగళవారం బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుంచి బాంబేకాలనీ వరకు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టాలని, చినరావిగూడెం వరకు డబల్‌రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యనరకమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# సమస్యలు పరిష్కరించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17 ః**

సింగరేణి అధికారులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సీఎంవోఏఐ) ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా అధికారులు మంగళవారం ఏరియా ఇన్‌చార్జి జీఎం వెంకటరామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 18నుంచి 21వరకు అన్ని ఏరియాల్లోని మంత్రులు, పార్లమెంటన సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతిపత్రాలు పంపనున్నట్లు, 23న రాష్ట్రముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలకు లేఖలు సమర్పించనున్నట్లు, ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే 24 నుంచి శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంవోఏఐ మణుగూరు ఏరియా సభ్యులు ఇస్లావత్ సతీష్‌కుమార్, రమేష్, సాయిల సురేష్, కోడి కృష్ణమూర్తి, ఆర్.శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, శోభన్, రామ్‌శంకర్, ఎం.నర్సింహారావు, అనురాధ, సంధ్యారాణి, శ్రీనివాసరావు, పాపారావు, రామేశ్వరరావు, సింగు శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.







# వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు**

**పినపాక ప్రభాతవార్త జూన్ 17:**



వాహనదారులు తమ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ తో కలిసి మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆటో, ద్విచక్ర వాహనదారులతో మాట్లాడుతూ వాహనదారులు క్షేమంగా ఇంటికి వెళ్లే నేపథ్యంలో తమ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మైనర్లకు తల్లిదండ్రులు వారి వాహనాలు ఇవ్వొద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చలానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పలు వాహనదారులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ విద్యార్థి వివేక్‌కు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17 ః**



మణుగూరు పట్టణంలోని శ్రీభార్గవ, మైత్రీ షోరూమ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం స్విమ్మింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థి బాలాజీ వివేక్‌ను ఘనంగా సన్మానించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన అండర్-14 స్విమ్మింగ్ పోటీల్లో మణుగూరు మండలం పీవీకాలనీకి చెందిన బాలాజీవివేక్ గోల్డ్‌మెడల్ సాధించడంతో శ్రీభార్గవ ఆటోమొబైల్స్ హీరోషోరూమ్ యజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మైత్రీ హోండా షోరూమ్ యజమాని సానికొమ్ము వెంకటరెడ్డిలు ప్రత్యేకంగా వివేక్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేవలం నెలరోజుల్లో కోచ్‌లు పాండురంగారావు, సందీప్‌ల ఆధ్వర్యంలో మెడల్ సాధించడం మణుగూరుకు ఎంతో గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు సామా శ్రీనివాసరెడ్డి, సెక్రెటరీ రావులపల్లి రామ్మూర్తి, కోశాధికారి వడ్డానం రమేష్, ఆలేటి అశోక్‌రెడ్డి, రెడ్డం శంకర్‌రెడ్డి, రమేష్, కోటేశ్వరి, రాంబాబు, క్రాంతి, షోరూమ్‌ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన బీ.ఎడ్ కళాశాలలో ప్రవేశాలకై ధరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

2025 - 27 విద్యా సంవత్సరానికి గాను గిరిజన డిఎల్ఈడి కళాశాల 11వ బ్యాచ్ కి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో మొత్తం 50 సీట్లు కలవని దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఏజెన్సీ ప్రాంత వాసులు అయ్యి ఉండాలని, విద్యార్థులు ఇంటర్మీడియట్ లో కనీసం 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. ఈనెల 16 నుండి జూలై 10వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. గిరిజన డి ఎల్ ఈడి కళాశాల 2014-15 విద్యా సంవత్సరంలో ప్రారంభమైందని, ఈ కళాశాల కేవలం ఏజెన్సీ ప్రాంత విద్యార్థులను ఉపాధ్యాయులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిన ఏకైక ప్రత్యేక కళాశాల అని, ఈ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎటువంటి అర్హత పరీక్షలు లేకుండా కేవలం మెరిట్ ఆధారంగా సీట్లు ఎంపిక చేయటం కళాశాలలో ఉన్న ప్రత్యేకత అని, ఈ కళాశాలను 2014లో ఏకపాకలో పక్కా భవనాలతో ఏర్పాటు చేసినప్పటికీ ఆ తర్వాత రాష్ట్ర విభజన సమయంలో ఏటపాక ఆంధ్రకు వెళ్లడం వలన ఈ కళాశాలను 2015 నుండి భద్రాచలంలోని గిరిజన బీఈడీ కళాశాలలో ప్రారంభించడం జరిగిందని, 2014 నుండి ఈరోజు వరకు 10 బ్యాచలు పూర్తిచేసుకుని మొత్తం 450 మంది విద్యార్థులకు ఉపాధ్యాయ శిక్షణ ఇవ్వడం జరిగిందని, దీనిలో దరిదాపుగా 49 మంది ఎస్టీటి ఉద్యోగాలు సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు చేయడం గర్వకారణమని ఆయన అన్నారు. కళాశాలలో మొత్తం 50 సీట్లు ఉండగా కేవలం తెలంగాణ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డీఎడ్ కళాశాల లేకపోవడం వల్ల గిరిజన డి ఎల్ ఈ డి కళాశాలకు ఎస్సీ ఆర్ టి వారు నిర్వహించే



నీలివి ట్రెనింగ్, ఇతరత్రా శిక్షణలో ప్రత్యేక గుర్తింపు ఉందని, 2023 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము ఎస్జీటీ పోస్టులకు కేవలం డి ఈ డి చేసిన వారు మాత్రమే అర్హులు అని తీర్పు ఇవ్వడంతో గిరిజన బి.ఎడ్ కళాశాలకు మరింత ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. ఈ కళాశాలలో ప్రత్యేకతలు, ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడిన ప్రత్యేక ఏకైక కళాశాల, ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా అనగా పూర్తిగా మెరిట్ ద్వారా సీట్ల కేటాయింపు, ప్రతి సంవత్సరం 100 డిస్టింక్షన్ లో ఫలితాలు, కళాశాల ప్రాంగణంలో మహిళలకు ప్రత్యేకమైన హాస్టల్ సదుపాయం, విద్యార్థులకు ప్రత్యేకమైన లైబ్రరీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన ప్రక్రియలో మరియు డీఎస్సీ సంబంధించిన అంశాలు పాఠ్యాంశాలతో పాటు బోధించుట, టిఎల్ఎం వర్క్ షాప్స్ సెమినార్స్, డిబేట్స్, పరీక్షలు నిర్వహించుట, నాణ్యమైన విద్యా బోధన, థియరీ మరియు ప్రాక్టికల్ సమ ప్రాధాన్యత కల్పించుట, ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని ఆయన అన్నారు. కావున దరఖాస్తు చేయు అభ్యర్థులు ప్రిన్సిపాల్, డి ఎల్ ఈ డి కళాశాల చర్ల రోడ్డు భద్రాచలం నందు సంప్రదించాలని, ఈ దరఖాస్తులు ఉట్నూర్ మరియు ఏటూరునాగారం ఐటీడీఏలలో కూడా లభిస్తాయని ఆయన అన్నారు. మరిన్ని వివరాల కొరకు ప్రిన్సిపాల్ వైకెడి భవాని ఫోన్ నెంబర్లు 9959575539,9949493416 లకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన కోరారు.



# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఇంటర్ ఫలితాలలో సాహితీ విజయ డంకా

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:



ఇంటర్ బోర్డ్ ఈ రోజు ప్రకటించిన అడ్వాన్స్ ఇంటర్ ఫలితాలలో సాహితీ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది . ఎంపీసీ ప్రథమ సంవత్సరం లో సాదియ తస్నీర్ 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి స్టేట్ 2వ ర్యాంక్ కైవసం చేసుకుంది . అదే విభాగం లో బత్తిని కావ్య శ్రీ 466/470 మార్కులతో స్టేట్ 3 వ ర్యాంక్ సాధించింది. సీఈసీ ప్రథమ సంవత్సర విభాగం లో 500 మార్కులకు గాను 494 మార్కులు సాధించి స్టేట్ 2 వ ర్యాంక్ తో ప్రభంజనం సృష్టించిన విద్యార్థులు హర్షిత శర్మ 494/500,గుగులోత్ విఘ్నేష్ 494/500, అదే విభాగం లో ప్రదీప్ 491 మార్కులు సాధించాడు. బైపిసి విభాగం లో మొహమ్మద్ షాహెస్త 440 మార్కులకు గాను 435 మార్కులతో స్టేట్ 4 వ ర్యాంక్ కైవసం చేసుకుంది . మాహీన్ జబీన్ 430/440 మార్కులు సాధించింది. సాహితీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసినా కార్యక్రమం లో ఉత్తమ ఫలితాల సాధించిన విద్యార్థులందరికీ కళాశాల డైరెక్టర్ నాగిరెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిసిపాల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపకులు మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి..

**- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి..**

**- జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

కొత్తగూడెం, జూన్ 17 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్ పి రోహిత్ రాజు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు.గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు.జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్లు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు



తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**- మాదకద్రవ్యాలు వినియోగించిన, రవాణా చేసిన పిడి యాక్టర్ నమోదు చేస్తాం : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

మాదకద్రవ్యాలు వినియోగించిన లేదా రవాణా చేసిన పీడీ యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 3,500 కేజీల గంజాయిని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాకు ఒరిస్సా నుండి వయా సీలేరు ద్వారా అటవీ ప్రాంతం నుండి గంజాయి రవాణా నియంత్రించేందుకు భద్రాచలం చెక్ పోస్ట్ ద్వారా 24 గంటల పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి గంజాయి రవాణా ను అడ్డుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మాదకద్రవ్యాలు గుర్తించేందుకు రెండు నార్కోటిక్ డాగ్ లను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. దానికి గాను రాష్ట్రస్థాయిలో అవార్డు కూడా అందుకున్నామన్నారు. ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానం మరియు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. మాదకద్రవ్య ల వినియోగం పట్ల విద్యార్థులకు మరియు యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వాటి వినియోగం వల్ల పడే శిక్షల గురించి తెలపాలని అధికారులకు సూచించారు. పాఠశాల లో పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగాన్ని అడ్డుకునేందుకు డ్రగ్ టెస్టింగ్ కిట్లను కూడా అందుబాటులోకి తేనున్నట్లు ఆయన తెలిపారు. భద్రాచలంలో డి ఎడిక్షన్ సెంటర్ ను కూడా అందుబాటులో తీసుకువచ్చినట్లు ఎస్పీ తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో భద్రాచలం ఏ.ఎస్.పి విక్రాంత్ సింగ్, ఎక్సైజ్ సూపర్ టెంట్ జానయ్య, ఇల్లందు డి ఎస్పీ రమణమూర్తి, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా శిక్షణా తరగతులు ప్రారంభం

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:



జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వము, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు 14.06.2025 నుండి 20.06.2025 నిర్వహించే యోగా బూట్ క్యాంపుల నిర్వహణ లో భాగముగా సోమవారం ఇల్లందు ఏరియాలోని మైన్స్ అండ్ డిపార్ట్మెంట్స్, జిఎం ఆఫీస్ ల నందు యోగా శిక్షకులచే ఉద్యోగులకు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అ ద విధముగా జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఉదయం ఇల్లందు ఏరియా ఉద్యోగులచే మెగా యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ల అధికారులు ఉద్యోగులు యోగా మాస్టర్ పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు జరగాలి

**- కళాశాల మరమ్మత్తు పనులను పరిశీలించిన ఈఈ**

**కారేపల్లి జూన్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహిస్తున్న మరమ్మత్తు పనులను పంచాయతీరాజ్ ఈ ఈ మహేష్ మంగళవారం పరిశీలించారు. పనులు నిర్వహిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మరమ్మత్తు పనులు ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్లు సూచించారు. కళాశాల భవనాలు కురుస్తుండటంతో ప్రిన్సిపల్ విజయ్ కుమారి జిల్లా అధికారులకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ విజ్ఞప్తి చేసిన క్రమంలో ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరమ్మతు పనులకు 30 లక్షల రూపాయలు మంజూరు కావడంతో పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఈ ఈ మాట్లాడుతూ నిబంధనలు కనుగుణంగా పనుల నిర్వహించాలని ఆదేశించారు. పనుల నిర్వాహణలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి కొండపల్లి శేషు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా పథకం వానాకాలం 2025-26...

**- వివరాలు వెల్లడించిన కలెక్టర్**

కొత్తగూడెం, జూన్ 17 - ప్రభాతవార్త:

రైతు భరోసా క్రింద లబ్ది పొందిన రైతుల వివరాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.రైతు భరోసా పథకం లో భాగంగా జిల్లాలో గత యసంగిలో వున్న పట్టాదారుల సంఖ్య 1,78, 545. గాను ఈ వానాకాలంలు కొత్తగా ఇచ్చిన పట్టాదారుల సంఖ్య 1023 మరియు గత సీజన్లో బ్యాంకు వివరాలు సరిగా లేని పట్టా దారుల సంఖ్య 832 మరియు 550 మంది గతంలో బ్యాంకు వివరాలు నమోదు చేయనివారు వున్నారు.వానాకాలం పంటకు సంబంధించి ఇప్పటి వరకు జిల్లాలు 1,79, 535 మంది లబ్దిదారుల వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా సేకరించి పోర్టల్ లో నమోదు చేయటం జరిగినది. వీటికి సంబంధించి 1606202 వరకు 1,48,823 మంది లబ్ది దారులకు గాను 186,38,77,971 రూ// లను ట్రెజరీకి పంపటం జరిగినది. నిన్నటి వరకు 83,271 మంది లబ్దిదారులకు గాను 56,69,78,012/ నేరుగా రైతుల ఖాతాలలో జమచేయటం జరిగినది .ఈ రోజు అనగా 17/06/2025న మరో 30,127 మంది లబ్దిదారులకు గాను 45,41,05671/ నేరుగా రైతుల ఖాతాలో జమ చేయటం జరిగినది .మొత్తం లబ్దిదారులు 1,13,398 లబ్దిదారులు గాను 102,10,83,683/ జమ చేయడం జరిగింది.నూతనంగా పట్టాలు పొందిన రైతులు తమయొక్క పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు,బ్యాంకు అకౌంట్ నకలును సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించి రైతు భరోసా పోర్టల్ నందు నమోదు చేసుకోనవలసినదిగ రైతులను కలెక్టర్ కోరారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందుతుందని ఎటువంటి రైతులు ఆందోళనలు చెందవద్దని కలెక్టర్ తెలిపారు.

# కేటీపీయస్ నూతన ప్లాంట్ కు,యన్.యమ్.డీ.సీ ప్లాంట్ పునరుద్దరణకు కృషి చేస్తా

**- కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి**

పాల్వంచ, జూన్ 17 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో వున్న కేటీపీయస్ 800 మెగావాట్ల నూతన ప్లాంట్కు ఎన్ఎండీసీ ప్లాంట్ పునరుద్దరణ కు ముమ్మరంగా క్రుషి చేస్తున్నానని,రెండు ప్లాంట్ ను ప్రారంభించుట కు తన వంతు క్రుషి చేస్తున్నానని రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి హామీ ఇచ్చారు.మంగళవారం హైదరాబాద్ ఆమే నివాసంలో ఐఎన్టీయూసీ తెలుగు ఉమ్మడి రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ జలీల్ అధ్యక్షతన ఆమేను కలిసి వినతిపత్రం అందచేసారు.పాల్వంచను మరలా పారిశ్రామిక ప్రాంతం గా అభివృద్ధి చెందాలంటే రెండు ముఖ్యమైన ప్లాంట్లు ఇటు కేటీపీయస్,యన్.యమ్.డీ.సీ లను ప్రారంభించాలని కోరారు.రేణుకా చౌదరి స్పందిస్తూ వెంటనే యన్.యమ్.డీ.సీ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ ముఖర్జీ చరవాణిలో యన్.యమ్.డీ.సీ స్పాంజ్ ఐరన్ యూనిట్ ను పునః ప్రారంభించాలని కోరారు..రెండు ప్లాంట్స్ ను ప్రారంభించుట కు క్రుషి చేస్తున్నానని త్వరలో అవి నెరవేరుతాయని హామీ ఇచ్చారు.వినతి పత్రం సమర్పించిన వారిలో ఐఎన్టీయూసీ పాల్వంచ అధ్యక్షుడు బాలు నాయక్,ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు,నరేష్ లు వున్నారు.ముందుగా రేణుకా చౌదరి కి బొకే అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు.

# అశ్వారావుపేట కాంప్లెక్స్‌లో బడిబాట

**ఘనంగా సమ్మిళిత, బాలిక విద్యాదినోత్సవాలు**

అశ్వారావుపేట రూరల్, జూన్ 17 ప్రభాతవార్త:



అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని బడిబాటలో భాగంగా పలు పాఠశాలల్లో మంగళవారం సమ్మిళిత విద్యాదినోత్సవం, బాలిక విద్యాదినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రారంభించిన కాంప్లెక్సు హెచ్ఎం హరిత మాట్లాడుతూ అశ్వారావుపేట హైస్కూల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రత్యేక బోధన జరుగుతుందని ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక ఉపాధ్యాయుడిని నియమించిందని వీరి ద్వారా ప్రత్యేకఅవసరాలు కలిగిన పిల్లలను బడిలో చేర్పించామని తెలిపారు. అదేవిధంగా బాలికావిద్యాదినోత్సవాన్ని పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం బాలికా విద్యాభివృద్ధికొరకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించిందని బాలికలు సాధికారికతను సాధించాలని ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు. బాలికలందరికి వారు ఆరోగ్యపరంగా, సమాజపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలికా సాధికారికత కమిటి కన్వీనర్ పర్వీన్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయుడు రామ్మోహన్, సిఆర్పి ప్రభాకరాచార్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా ఆన్లైన్‌కు నేడు ఆఖరు తేదీ

దమ్మపేట రూరల్, జూన్ 17 ప్రభాతవార్త:



కొత్తగా వచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఆన్లైన్ చేయించటానికి జూన్ 18 బుధవారం ఆఖరు తేదీ అని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి విలేకర్లకు తెలిపారు. .దమ్మపేటలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొత్త పట్టాదార్ పాసు పుస్తకాలు కలిగిన రైతులు వెంటనే వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి పట్టాదార్ పాసుపుస్తకం , బ్యాంక్ రన్నింగ్ అకౌంట్ ,ఆధార్ కార్డు అందజేసి , ఈ సీజన్ నుండే రైతు భరోసా పొందాలని సూచించారు.

# అశ్వారావుపేట వార్త



# విద్యార్థుల నూతన ప్రవేశాలకు బడిబాట

దమ్మపేట రూరల్ జూన్ 17 ప్రభాతవార్త :



ప్రత్యేక అవసరాల విద్యార్థుల నూతన ప్రవేశాల కొరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంఈఓ కె.లక్ష్మి తెలిపారు. మంగళవారం కొత్తపేట ప్రాథమిక పాఠశాల పరిధిలో గల ప్రత్యేక అవసరాల విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను నూతన ప్రవేశాలను నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఫిజియోథెరపీ విద్యార్థుల ఉపయోగించుకోవాలని డాక్టర్ ప్రభాకర్ వివరించారు. మండలంలో ఉన్న ప్రతి సి డబ్ల్యూ ఎస్ పిల్లలు ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంఈఓ లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో మండల ఐఆర్పి కోఆర్డినేటర్ నాగలక్ష్మి, కనకదుర్గ, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షరాభ్యాసాలు


దమ్మపేట రూరల్ జూన్ 17 ప్రభాతవార్త :



అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి ప్రాజెక్టు అధికారిని ఆధ్వర్యంలో పిల్లలకు అక్షర్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు పేరు నమోదు చేసి ఎగ్ బిర్యానీ తయారు చేయించి పిల్లలకు వడ్డించడం జరిగిందని సూపర్వైజర్ సాలమ్మ తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# పేటలో భూ భారతి రెవెన్యూ సదస్సు

అశ్వారావుపేట రూరల్, జూన్ 17 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేటలో మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ రామకృష్ణ పాల్గొని రైతుల నుండి పలు సమస్యలపై దరకాస్తులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ సదస్సులను చేపట్టింది. ఈ సదస్సులో రైతులు తమ భూ సమస్యలకు నిర్దేశించబడిన దరఖాస్తుఫారంలో దరఖాస్తు చేసుకొని వాటి పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులో అధికారులకు అందజేశారు.

# పారిశుద్ధ్య కార్మికులు లేనిదే సమాజం యొక్క మనుగడలేదు

**- నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి**

**- పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన ఫజల్ బక్షి**

చంద్రుగొండ ప్రభాతవార్త :

పారిశుద్ధ్య కార్మికులు లేనిదే సమాజం యొక్క మునగడ లేదని వీరు చేస్తున్న సమాజసేవ భగవంతుడు ఇచ్చిన వరం అని అశ్వారావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి కొనియాడారు. ప్రపంచ పరిశుభ్రత శ్రామికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బెండలపాడు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను, సిబ్బందిని, ఆయన శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా సమయంలో పారిశుద్ధ కార్మికులు చేసిన సేవలు మరువలేనివన్నారు. కరోనా సమయంలో ప్రపంచానికి మీవిలువ మీఅవసరం అనేది ప్రజలకు తెలిసిందన్నారు. కరోనా



సమయంలో మీ ప్రాణాలు పణంగా పెట్టి పనిచేశారని మీ సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. ప్రపంచ పరిశుభ్రత శ్రామికుల దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ కార్మికులు సన్మానించడం తనకు దొరికిన గొప్ప భాగ్యం అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రోహిత్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఒర్సు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పొట్ట రాము, ఆంగోతు రమేష్, అయోధ్య రామయ్య, రాయల నరేష్, పోడియం నరసింహారావు, కణితి తిరుపతిరావు, పద్దం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుకాచౌదరిని సన్మానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు

**వైరా, జూన్17, ప్రభాతవార్త:**

కేంద్ర మాజీ మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి వారి నివాసం నందు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు నాయకత్వంలో వైరా నుండి భారీ ఎత్తున కాంగ్రేస్ పార్టీ శ్రేణులు వెళ్లి శాలువా కప్పి గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల పార్టీ ప్రకటించిన రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావుకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతతో పార్టీ శ్రేణులు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం కట్ల రంగారావు మాట్లాడుతూ 35 సంవత్సరాల నుండి కాంగ్రేస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కల్పించడం మంచి శుభసూచకమని పార్టీలో కష్టపడ్డ వారికి ఎవరికైనా గుర్తింపు లభిస్తుందని వారి పేర్కొన్నారు. సన్మానించిన వారిలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కాంపాటి శేషగిరి, కట్ల నాగరాజు, రేచర్ల




రాముడు, కట్ల సంతోష్, సయ్యద్ అన్వర్‌పాషా, గుత్తికొండ వీరబాబు, గుడిమల్ల రత్తయ్య, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ కాంగ్రేస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలి: పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**వైరా, జూన్17, ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో సంస్థాగత నిర్మాణంలో భాగంగా వైరా పట్టణ కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పార్టీ పటిష్టంగా బలపడాలంటే ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వెళ్లి ఏదోరకంగా అందుతున్నాయని కోరారు. వార్డు అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని నఅఅన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, మాజీ మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, యూత్ కాంగ్రేస్ నాయకులు పమ్మి అశోక్, పట్టణ కాంగ్రేస్



నాయకులు పొదిల హరినాధ్, దార్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

- చిన్నారుల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య పునాది
- పుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈఓ

**కారేపల్లి జూన్ 17 ప్రభాతవార్త :**



గ్రామాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని చిన్నారుల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య పునాది లాంటిదని మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజ్ అన్నారు. ప్రాథమిక విద్యకు సంబంధించి జిల్లా కార్యాలయం ద్వారా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 4864 నోట్ పుస్తకాలు సింగరేణి మండలానికి రాగా మండలంలోని 59 పాఠశాలలకు పుస్తకాలను మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎం ఈ ఓ సంబంధిత ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో బడిబాట కార్యక్రమం ద్వారా అనేక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంతోపాటు తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులకు అదనపు సమయం తీసుకుని బోధించాలని సూచించారు. పలు పంచాయతీలలో బడిబాట కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసించారు. నేడు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులే పోటీ పరీక్షల్లో ప్రథమ స్థానంలో ఉంటున్నారని అన్నారు. మండలం వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రాథమిక విద్యాబోధన కొనసాగుతుందన్నారు. గ్రామాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ మోతీలాల్, స్ట్రాంగ్ టీచర్ ఎల్ లక్ష్మణ్, సిఆర్పీలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను ప్రోత్సహించండి

- ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు హుందాగా వ్యవహరించాలి
- తోట శ్రీనివాసరావు కృషి అమోఘం

**తల్లాడ, జూన్ 17, ప్రభాతవార్త**



ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన గురువులు కొందరు విద్యను భ్రష్టు పట్టిస్తుండగా ఉన్నత చదువులేకపోయినప్పటికీ ఓ చిరు వ్యాపారి విద్యార్థులను ప్రోత్సహించడం కోసం రూ. 15 వేల నగదును అందజేసి విద్యాప్రియుడిగా మారాడు. మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన తోట శ్రీనివాసరావు ఉన్నత చదువులు చదవకపోయినా లయన్స్ క్లబ్‌లో సభ్యుడిగా ఉంటూ చిరు వ్యాపారాలు చేస్తున్నాడు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి లయన్స్ క్లబ్ బాధ్యులు అన్నారుగూడెం పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార విందుకు నగదు అందజేసిన అనంతరం తోట శ్రీనివాసరావు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన వారికి రూ. 5 వేల చొప్పున నగదు అందజేస్తామని హామీ ఇచ్చి ముగ్గురికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు, మాజీ జోన్ చైర్మన్ దారా శ్రీనివాసరావుతోటి సభ్యులతో కలిసి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు నగదు అందజేయగా, మరి కొందరు పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చినట్లవుతుందని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికితీయడంలో ఉపాధ్యాయులు కృషిచేయాల్సిన అవసరం ఉన్న పరిస్థితుల్లో కొందరు ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థకే మాయని మచ్చలా తయారయ్యారని వాపోయారు. పాఠశాలతో సంబంధం లేని కొందరు పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తుండగా పాఠశాలకు వచ్చి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు బాధ్యత ఉండదా అని ప్రశ్నించారు. ఈ విద్యా సంవత్సరంలోనైనా మండలంలోని కొందరు ఉపాధ్యాయులు గతంలో లాగా వ్యవహరించకుండా తల్లాడ మండలానికి గుర్తించే తెచ్చేలా విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్ఈ అయిన పూర్వ విద్యార్థి ఇనుగుర్తి శ్రీనివాసాచారి, వజ్జం అప్పారావు, దారా విష్ణుమోహన్‌రావు, హెచ్ఎం దామోదర ప్రసాద్, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, మారెళ్ళ వెంకటయ్య, దొబ్బల శ్రీను, నంబూరి కనకదుర్గా ప్రసాద్, రిటైర్డ్ ప్రొఫెసర్ బొజ్జా అప్పారావు, ట్రాన్స్‌కో ఎఈ రాయల ప్రసాద్, గోవిందు శ్రీనివాసరావు, తుమ్మలపల్లి రమేష్, కటికి వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, ఆపతి వెంకట రామారావు, మహమ్మదీయ విద్యాసంస్థల నిర్వాహకులు ఎస్‌కె. అబ్దుల్‌పాషా, పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# తల్లాడ మండల టిడిపి అధ్యక్షుడిగా సరికొండ శ్రీనివాసరాజు

**తల్లాడ, జూన్ 17, ప్రభాతవార్త**





తల్లాడ మండల టిడిపి అధ్యక్షుడిగా సరికొండ శ్రీనివాసరాజు ఎన్నికయ్యారు. స్థానిక కేతినేని థియేటర్‌లో మండల కమిటీ నాయకుల మధ్య ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఎన్నికలో ఇద్దరు నాయకులు పోటీపడగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పనిచేసిన సరికొండ శ్రీనివాసరాజును మండల పార్టీ అధ్యక్షులుగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటి కార్యదర్శిగా వి.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా రావూరి రవిప్రసాద్, మూకర దోనేష్‌లను ఎన్నుకున్నారు. అలాగే మండల తెలుగు యువత అధ్యక్షులుగా శీలం నర్సిరెడ్డి, కూచిపూడి వెంకటేశ్వరరావు, దూపాటి భద్రరాజు, రామారావు, పోతురాజు కృష్ణ, ప్రసాద్, వెంకటి, నారపోగు ప్రసాద్, ఎస్‌కె. బాబు, చల్లా నాగయ్య, మొక్కా కృష్ణార్జున్, దుగ్గినేని వెంకటేశ్వర్లు, కొమ్మినేని సత్యనారాయణ, రామయ్య, నాసగోని సురేష్‌బాబు, కొమ్మినేని రాము, శీలం ప్రభాకర్, వజీర్‌లు ఎన్నికయ్యారు.

## తల్లాడలో టిడిపి ప్రతిష్ఠ పెంచండి...

తల్లాడ మండలంలో టిడిపి ప్రతిష్ఠ పెంచేలా కమిటి సభ్యులు కృషిచేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరిశ్చంద్ర విజ్ఞప్తి చేశారు. మండల కమిటి ఎన్నికకు పరిశీలకులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు టిడిపికు జిల్లాలోనే కంచుకోట అని, టిడిపి నుండే ఇతర పార్టీలకు వెళ్ళి టిడిపిను నిర్వీర్యం చేశారని, అయినా కార్యకర్తల్లో టిడిపికి ప్రజాదారణ ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. శ్రీనివాసరాజు మూడు దశాబ్దాలుగా పైగానే టిడిపిలోనే క్రియాశీలకంగా పనిచేసిన వ్యక్తి అని గుర్తు చేశారు.

# పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణను సన్మానించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

**వైరా, జూన్17, ప్రభాతవార్త:**



పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సీనియర్ కాంగ్రేస్ నాయకులు నూతి సత్యనారాయణను వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, పమ్మి అశోక్, పెద్దప్రోలు లక్ష్మయ్య, పలువురు కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి వాకాటి శ్రీహరిని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట...

**సత్తుపల్లి జూన్ 17 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో ఇటీవల నూతనంగా పశుసంవర్ధక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకాటి శ్రీహరిని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు మంగళవారం హైదరాబాదులోని ఆయన చాంబర్లో కలుసుకున్నారు. మంత్రివర్గ విస్తరణలో తాజాగా మంత్రి పదవి పొందిన వాకాటి శ్రీహరిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి నూతన మంత్రి శ్రీహరికి ఎమ్మెల్యే వివరించడం జరిగింది. ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ ప్రముఖులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఉన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ



ఎమ్మెల్యే రాష్ట్ర హౌసింగ్ మాజీ చైర్మన్ శ్రీశైలం గౌడ్ జన్మదినం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయ నందు కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా సంఘాలకు రూ.22 లక్షలు చెక్కులు ఇచ్చిన డాక్టర్ మట్ట





**వేంసూర్, జూన్ 17, పభాతవార్త:**

ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలని ఆలోచనతో ముందుకు వెళ్తున్నారని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ కోరారు. ఏంసూరు మండలంలోని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి లోన్ బీమా ప్రమాద బీమా కింద 23 సంఘాలకు, 23 మంది సభ్యులకు 22, లక్షల 59 వేల 345 రూపాయలు విలువైన చెక్కులను డాక్టర్ మాట దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా మంగళవారం మహిళలబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట దయానంద్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఉద్దేశంతో ఇందిరమ్మ పాలనలో ప్రతి మహిళ కోటీశ్వరాలు కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తాసిల్దార్ మాణిక్యరావు, ఎంపీడీవో రాజారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్ది జగన్మోహన్రావు, ఫైజుద్దీన్, పుచ్చకాయల సోమిరెడ్డి, డ్వాక్రా మహిళా సంఘాలు హాజరైన వారిలో ఉన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ ప్రదేశాన్ని పరిశీలించిన డాక్టర్ మట్ట.. ఏం సూర్ మండలం కల్లూరు గూడెం గ్రామంలో 40 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ ప్రదేశాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ మంగళవారం పరిశీలించారు. ఆయిల్ పెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ,ఎండి యాస్మిన్ భాష , ఆ శాఖ అధికారుల సమక్షంలో ఇటీవల రాష్ట్ర వ్యవసాయ సహకార జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చే భూమి పూజ చేయడం జరిగింది. అధునాతన టెక్నాలజీతో ఇక్కడ నిర్మిస్తున్న ఈ పామాయిల్ ఫ్యాక్టరీ ఖమ్మం జిల్లాలోని ఈ ఫ్యాక్టరీ తొలి ఏకైక ఫ్యాక్టరీ కానుంది.

# అడవి మల్లెలలో అమ్మ మాట అంగనవాడి బాట..





**పెనుబల్లి, ప్రభాతవార్త జూన్ 17:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని లంకపల్లి సర్కిల్ సూపర్వైజర్ అనురాధ సమక్షంలో ప్రాజెక్ట్ అధికారిణి జ్యోతి ఆధ్వర్యంలో పెనుబల్లి మండల పరిధిలోని అడవిమల్లెల లో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ని 1,2అంగనవాడి సెంటర్ద లో ర్యాలీ నిర్వహించి పిల్లలకు అక్షరాభ్యాసాలు చేసి తల్లులకు పోషకాహారం దాని యొక్క ప్రాముఖ్యత గురించి సూపర్వైజర్ అనురాధ వివరించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రీస్కూల్ యొక్క అవశ్యత గురించి తల్లులకు వివరించి ప్రతి వారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పిల్లలకు తల్లులకు ఎగ్ బిర్యానీ చేసి పోషకాహారాన్ని అందించాలని అంగన్వాడి టీచర్లకు పిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్,పాఠశాల హెచ్ఎం రామానూజచార్యులు టీచర్, ఉపాధ్యాయులు సతీష్, బాల్యా నాయక్, అంగన్వాడి టీచర్లు మాధవి, రాణి ఆయా కళ్యాణి ఆశా వర్కర్ యశోద గ్రామంలోని రెండు సెంటర్ల పరిధిలోని చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులు ఉన్నారు.

## 19న కొమ్మినేపల్లిలో రెవెన్యూ సదస్సు

### - కొండాయిగూడెం రెవిన్యూ పరిధిలోని గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - తాసిల్దార్ సిహెచ్ సుధాకర్



**కామేపల్లి, జూన్ 17 ప్రభాతవార్త:**

కామేపల్లి మం డలం కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యాల యంలో ఈనెల 19న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సు ను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ మంగళవారం తెలిపారు.కొండాయిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలోని కొమ్మినేపల్లి,రుక్కితండా, రాయిగూడెం,ఎంబీ బంజర,బండిపాడు,కొండా యిగూడెం పరిధిలోని రైతులు భూ సమస్యలపై సదస్సులో దరఖాస్తు చేసుకొని రసీదును పొందాలని కోరారు.ఈ సదవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఈనెల 5న రుక్కి తండాలో రెవిన్యూ సదస్సును నిర్వహించడం జరిగిందని తెలిపారు.కొండాయిగూడెం రెవిన్యూ పరిధిలోని గ్రామాల రైతుల విజ్ఞప్తి మేరకు కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రెవిన్యూ సదస్సు భూ సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని అన్నారు.సదస్సు విజయ వంతం కోరుతూ ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని తాసిల్దార్ సుధాకర్ వెల్లడించారు.




# సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు కోసం ఎమ్మెల్యే ప్రత్యేక కృషి...

**సత్తుపల్లి జూన్ 17 ప్రభాతవార్త :**



నియోజకవర్గంలో పేద మధ్యతరగతి ప్రజలు వివిధ వ్యాధులు చోకి ప్రవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద ఆన్లైన్ చేయించుకున్న వారి దరఖాస్తులను స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తీసుకెళ్లి మంజూరీకి ప్రత్యేక కృషి చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకొని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి లబ్ధిదారుల యొక్క దరఖాస్తులను చేత పట్టుకొని సెక్రటేరియట్ లోని సీఎం సహాయనిధి విభాగం కెళ్ళి సంబంధిత అధికారులు వద్ద కూర్చొని 101 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను మంజూరు చేయించి పేద ప్రజలను ఆదుకున్న ఎమ్మెల్యేగా డాక్టర్ మట్ట రాగమయి దయానందు నిలిచారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గరనుంచి ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకున్న పేద మధ్యతరగతి ప్రజానీకానికి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద లబ్ధిదారులకు చెక్కుల రూపేనా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందించిన ఘనత ఆమెకే దక్కుతుంది. కార్పొరేటు వైద్యశాలలో వైద్యం కోసం డబ్బులు ఖర్చు చేసుకున్న వారికి ఇట్టి సహాయ నిధి చెక్కుల రూపేనా అందుకున్న లబ్ధిదారులకు ఈ డబ్బులతో కొంత వారికి వెసులుబాటు కలుగుతుందని ఎమ్మెల్యే ఈ సహాయ సహకారాలు అందిస్తున్నారు.

# గంగారంలో అమ్మ మాట అంగనవాడి బాట...

**సత్తుపల్లి జూన్ 17 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గంగారం సర్కిల్ సూపర్వైజర్ గంగాజలం సమక్షంలో ప్రాజెక్ట్ అధికారిని మెహరూన్నిసా బేగం ఆధ్వర్యంలో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో త్రీ అంగనవాడి సెంటర్లో ర్యాలీ నిర్వహించి పదిమంది పిల్లలకు అక్షరాభ్యాసాలు చేసి తల్లులకు పోషకాహారం దాని యొక్క ప్రాముఖ్యత గురించి ప్రాజెక్టు అధికారిని మెహ రున్నిషా బేగం వివరించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రీస్కూల్ యొక్క అవశ్యత గురించి తల్లులకు వివరించి ప్రతి వారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పిల్లలకు తల్లులకు ఎగ్ బిర్యానీ చేసి పోషకాహారాన్ని అందించాలని అంగన్వాడి టీచర్లకు పిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాంబశివరావు టీచర్ ప్రమేల ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రసాదు, అంగన్వాడీ టీచర్లు షకీలా బేగం, కృష్ణకుమారి, సౌభాగ్యవతి, జ్యోతి, గంగాభవాని, తల్లులు పిల్లలు హాజరైయ్యారు.

# ఉత్సాహంగా "అమ్మ మాట అంగన్వాడీ బాట"

- హాజరైన డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి, సీడీపీవో కవి
- 25మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన సీడబ్ల్యూపీ
- జీళ్ల చెరువు రైతు వేదికలో ఘనంగా ప్రారంభం





కూసుమంచి, జూన్ 17 ( ప్రభాతవార్త ) :

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని రైతు వేదికలో తిరుమలాయపాలెం ప్రాజెక్టు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం"అమ్మ మాట అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి, సీడీపీవో కవిత, ప్రారంభించారు. అనంతరం 25మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులకు యూనిఫాంలు, పలకలు, బలపాలు అందజేశారు. చిన్నారులు అనేక రకాల వేషధారణలతో అకట్టుకున్నారు. ప్రీ స్కూల్ కార్నర్స్, ప్రీ స్కూల్ మెటీరియల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం, ఆటపాటలతో సరదాగా గడిపారు. డీడబ్ల్యూఓ, సీడీపీవో చిన్నారులకు అక్షింతలు వేసి, బొట్టు పెట్టి, వారికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం చిన్నారులకు బిర్యానితో భోజనం పెట్టారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అంగన్ వాడీ స్కూల్స్ పిల్లల అభివృద్ధి క్షేత్రాలుగా తీర్చిదిద్దబడుతున్నాయని అన్నారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లందర్ని కూడా అంగన్ వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. పిల్లల మేధో వికాసం గురించి అంగన్ వాడీ లో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో కలిగే అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమాదేవి, సువర్చల, ఉమా, పుష్పాలత, అంగన్వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, సరితా, ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన



కొత్తగూడెం, జూన్ 17 – ప్రభాతవార్త:

ఐటిడిఎ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ సూచనల మేరకు జిల్లా వైద్య అండ్ ఆరోగ్య అధికారి (డిఎంహెచ్ఓ) సమావేశ మందిరంలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశం డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎల్.భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డిపార్ట్మెంట్ ప్రస్తుతం అమలు చేస్తున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలతో వైద్య అధికారులు బాగా ప్రావీణ్యం కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ ఎల్. భాస్కర్ నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమాల విజయానికి సమగ్ర జ్ఞానం మరియు ప్రభావవంతమైన అమలు చాలా ముఖ్యమైనదని ఆయన నొక్కి చెప్పారు. కొత్తగూడెం డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ ఎస్. జయలక్ష్మీ మాతృ ఆరోగ్యం, పోషకాహార కార్యక్రమాలను కఠినంగా అమలు చేయవలసిన అవసరాన్ని ఎత్తి చూపారు. మాతృ, శిశు ఆరోగ్యంలో మెరుగైన ఫలితాలను నిర్ధారించడానికి దృష్టి సారించిన ప్రయత్నాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రడాక్టర్ మధువరన్, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ పి. స్పందన, డాక్టర్ పుల్లా రెడ్డి,డాక్టర్ అటునాగ్శ్రీ, సర్వైలెన్స్ ఆఫీసర్, ప్రపంచ ఆరోగ్య సంస్థ జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం పట్ల వైద్య అధికారుల నిబద్ధతను బలోపేతం చేయడానికి ఈ సమావేశం ఒక ముఖ్యమైన వేదికగా పనిచేసింది.

# ఏరియాను సందర్శించిన డీజీఎంఎస్ అధికారుల బృందం

- స్వాగతం పలికిన ఏరియా జీఎం



కొత్తగూడెం, జూన్ 17 – ప్రభాతవార్త:

గనులలో ప్రమాదాలను జరగకుండా భద్రతపై అవగాహన కలిగించుట కొరకు ఇంట్రాక్టివ్ సెక్షన్ ను ఈ నెల 19వ తేదీన ఇల్లందు క్లబ్ నందు నిర్వహించడం కొరకు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ టి.ఆర్. కన్నన్ వారి బృంద సభ్యులతో కొత్తగూడెం ఇల్లందు బంగ్లోస్ కు విచ్చేశారు . టి.ఆర్. కన్నన్‌కు ముందుగా సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈ ఎం) డి.సత్యనారాయణరావు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం సంబంధిత అధికారులతో గనులలో భద్రతపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని వారికి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఇంట్రాక్టివ్ సెక్షన్, సేఫ్టీ స్టేటస్ పై రివ్యూ ఇస్తూ, సేఫ్టీ పై సజెషన్స్‌ను ఇచ్చేందుకు గురువారం జరిగే కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా మంగళవారం వివిధ మైన్స్, డిపార్ట్మెంట్ లను సందర్శించి సంబంధిత అధికారులకు తగు సూచనలను సలహాలను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ టి.ఆర్. కన్నన్‌తో పాటు డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) ఆనంద్ వేల్, డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) అశోక్ కుమార్, ఎస్ఓటు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్, సనత్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), దిలీప్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ( మెకానికల్) కమలేష్ కుమార్, వర్మ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈ ఎం) డి.సత్యనారాయణ రావు, జిఎం కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు, జిఎం ఇల్లందు ఏరియా వి.కృష్ణయ్య, జిఎం (సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాసరావు, జిఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కేజీ తివారి, జిఎం (ఈ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర్ రావు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం. వెంకటేశ్వరరావు, డీజీఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డివై పిఎం గోవర్ధన్ హరీష్, వెల్ఫేర్ ఆఫీసర్ జీకేఓసి సయ్యద్ ఖలీల్ అహ్మద్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యు. అభిలాష్, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## వెంకట్య తండాలో గ్రామసభ

చంద్రుగొండ ప్రభాతవార్త :

చంద్రుగొండ మండలం వెంకటాయ తండా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో మంగళవారం దర్టీ అబ జాన్ జావియా గ్రామ్ ఉత్కర్స్ అభియన్ పథకం అమలు తీరుపై మండల స్థాయి అధికారులతో గ్రామ సభ జరిగింది కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు అవసరమైన ఆధార్ కార్డులు కుల ధ్రువీకరణ పత్రాలు బ్యాంకు ఖాతాలు పీఎం కిసాన్, క్రెడిట్ కార్డులు, శిక్ష బియాన్ , తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది ఈ నేపథ్యంలో ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించారు వెంకటాయ తండా పంచాయతీలో ఎవరెవరికి ఏమి కావాలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరినారు గ్రామసభలో తాసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఏవో వినయ్ ఎంపిఓ ఖాన్ తదితరులు పాల్గొన్నారు




## ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి

- పి.ఓ.ఎన్. సి.డి ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ రామారావు వెల్లడి

నేలకొండపల్లి జూన్ 17 ప్రభాతవార్త:



ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలను అందించాలని పి.ఓ.ఎన్. సి.డి ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ రామారావు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చెరువు మాదారం గ్రామం లోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులు, బిపి, క్యాన్సర్ షుగర్ వ్యాధులపై ఆయన వైద్య సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్, హెచ్ఈఓ బి.వీరన్న, చంద్రశేఖర్ ,విజయ్ కుమారి, వైద్య సిబ్బంది రోహిణి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## నాచేపల్లిలో చిన్నారులకు అక్షరాభ్యాసం

నేలకొండపల్లి, జూన్ 17 ప్రభాతవార్త :



అమ్మ బాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాచేపల్లి గ్రామం నందు గల ఒకటి, రెండు అంగన్ వాడి కేంద్రంల నందు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రీ స్కూల్ మెటీరియల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్ వైజర్ పి. నాగమణి, అంగన్ వాడి టీచర్లు టి. గోవర్ధనమ్మ, జే.నాగలక్ష్మి, ఆయాలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## డీజీఎం పర్సనల్‌కు సన్మానం

రుద్రంపూర్, జూన్ 17 – ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా నుండి ట్రాన్స్ఫర్ పై కొత్తగూడెం ఏరియా డిజిఎం పర్సనల్ బాధ్యతలు స్వీకరించిన వెంకట మోహన్ రావుకు బోకే అందించి శాలువ కప్పి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ సభ్యులు కాగితపు విజయ్ కుమార్, బ్రాంచ్ సెక్రటరీ అశోక్ తిరుపతయ్య పిట్ సెక్రటరీలు ఆంజనేయులు జి ఎస్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,గణేష్, రాజ్ కుమార్ తదితర టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ప్రగతి కొనసాగించాలి

**ముజమ్మిల్ ఖాన్**

**ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పటిష్ట చర్యలు**

**ప్రజలకు మన సంతోషాన్ని పంచాలి, వారిపై మన అసంతృప్తి ప్రదర్శించొద్దు**

**బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు అట్టహాసంగా ఆత్మీయ వీడ్కోలు**

**ఖమ్మం బ్యూరో జూన్ 17: ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమ అంశాలలో ఖమ్మం జిల్లా కొనసాగిస్తున్న విజయగాధను కొనసాగించాలని బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ సంచాలకులుగా బదిలీపై వెళ్తున కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని జిల్లా అధికారుల బృందం నిర్వహించారు. కలెక్టరేట్ కు చేరుకున్న ముజమ్మిల్ ఖాన్ కు గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్.సి.సి. కెడేట్స్, ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రగతిని ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారని, స్నేహపూర్వక వాతావరణంలో అధికారులంతా మంచి బృందంగా ఏర్పడి ప్రజా సమస్యలు పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేసేలా కలెక్టర్ చర్యలు తీసుకున్నారని అధికారులు వెల్లడించారు. అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి, రెవెన్యూ డివిజన్ అధికారులు, జిల్లా అధికారులు, పలువురు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో తమకు ఉన్న అనుభవాలను తెలియజేశారు. అందరి సహకారంతో జిల్లా అభివృద్ధి:ఈ సందర్భంగా బదిలీ పై పౌరసరఫరాల శాఖ సంచాలకులుగా వెళ్తున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ గా తన ప్రస్థానాన్ని ముజమ్మిల్ ఖాన్ వివరించారు. ఖమ్మం నేల చాలా పవిత్రమైందని, ఇక్కడ పని చేయడంలో చాలా సంతృప్తి లభిస్తుందని, వరదల సమయంలో ఇక్కడి అధికారులు, సిబ్బంది అద్భుతంగా పని చేశారని అన్నారు. ప్రజలకు నేరుగా క్షేత్రస్థాయిలో ఇంటరాక్ట్ అవుతూ వారి సమస్యలు పరిష్కరించేందుకు తనకు అవకాశం లభించిన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. హుస్నాబాద్ లో సబ్ కలెక్టర్ గా మొదటిసారి విధులకు చేరిన కొత్తలో ఒక ముసలావిడ తన దగ్గర వచ్చి దరఖాస్తు ఇచ్చి సమస్య పరిష్కారం చేయాలని కోరిందని, తాను ఇటీవలే చేరానని తన పరిధిలో రాదని చెప్పినా కలెక్టర్ కాబట్టి పరిష్కరించాలని ఆ ముసలమ్మ అడిగినప్పుడు ప్రజలకు వ్యవస్థ పట్ల ఉన్న నమ్మకం మొదటిసారి గమనించానని అన్నారు.కలెక్టరేట్ వ్యవస్థ 250 సంవత్సరాల నుండి ఉందని, మనకు వ్యక్తిగతంగా ఎటువంటి గౌరవం, గుర్తింపు ఉండదని, వ్యవస్థకు ఆ గౌరవం లభిస్తుందని అన్నారు. మనం ఉన్నా లేకపోయినా వ్యవస్థ ప్రజల కోసం పని చేయాలని, వ్యక్తిగత కాంట్రిబ్యూషన్ ఒక్కటి రెండు శాతాలు మాత్రమే ఉంటాయని అన్నారు.మనం న్యాయం ప్రకారం విధులు నిర్వహిస్తే ప్రజల ముఖాలపై కనిపించే సంతోషం నుండి వచ్చే సంతృప్తి ఎక్కడా లభించిందని అన్నారు.

శాంతి భద్రతలు సరిగా ఉంటేనే ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. వరదల సమయంలో కార్యాలయానికి పరిమితం కాకుండా పోలీస్ కమిషనర్ నేరుగా ప్రజలలో వెళ్లి పని చేశారని కలెక్టర్ తెలిపారు.గత సంవత్సరం భారీ వరదల నేపథ్యంలో వరద సహాయక చర్యలు, సాధారణ పరిస్థితులను పునరావృతం చేయడం వంటి అంశాలలో ఉద్యోగులు సఫలీ కృతులయ్యారని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను విజయవంతంగా సకాలంలో పూర్తి చేయడం కారణంగా వరదల విపత్తుల నుంచి బయటపడ్డామని, భవిష్యత్తులో వరదలు వస్తే ఎలా ఎదుర్కోవాలో పక్కా ప్రణాళిక తయారు చేసుకున్నామని అన్నారు.

మహిళలు అన్ని ప్రాంతాలు, మతాలు, కులాల వారిగా గత కొన్ని దశాబ్దాలుగా వివక్షకు గురయ్యారని, దానిని నివారించేందుకు మహిళలను బలోపేతం చేసేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. 50 శాతం జనాభాను విస్మరిస్తే అభివృద్ధి సాధ్యం కాదని, తన సొంత కుటుంబంలో కూడా మూడవా తరం అద్భుత స్థితిలో ఉందంటే కారణం ఒక మహిళ చదువుకోవడం మాత్రమేనని అన్నారు. నవ సమాజ నిర్మాణానికి పునాది సంక్షేమ శాఖ ద్వారా వేసే అవకాశం ఉంటుందని, బాల సదనం, అంగన్ వాడి కేంద్రాలకు చేసే పని చాలా సంతృప్తి కలిగించిందని అన్నారు. మహిళా మార్ట్, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల ల్యాబ్ ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, వరద సహాయక చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన ఇలాంటి అనేక కార్యక్రమాలు విజయ వంతంగా ఖమ్మం జిల్లాలో అమలవు తున్నాయి అంటే దానికి కారణం ఇక్కడ చిత్తశుద్ధితో పనిచేసే అధికారులు, సిబ్బంది ఉండటమేనని అన్నారు.

ఉద్యోగులు ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతి రోజూ కొంత సమయం నడవాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వ విధులతో పాటు తన కుటుంబానికి సమయం కేటాయించాలని అన్నారు. మనకు ఒక పని ఉంటే అధికారులు ఏ విధంగా స్పందించాలని కోరుకుంటామో అదేవిధంగా మన కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మనం ప్రవర్తించాలని, ఈ అంశాన్ని ఉద్యోగులంతా గుర్తుంచుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ స్థాయిలో సేవలు అందించిన ఖమ్మం జిల్లా తనకు ఎప్పుడు ప్రత్యేకంగా నిలుస్తుందని, 12 నెలల కాలంలో తనకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..ఖమ్మం అభివృద్ధి చెందేందుకు, జిల్లా యంత్రాంగం ఉత్సాహంగా పని చేసేందుకు అధికారులను ఎప్పటికప్పుడు మోటివేట్ చేసేందుకు పదవి విరమణ పోందుతున్న సిబ్బందిను సన్మానిస్తూ ప్రస్థానం కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలో అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలెక్టర్ ఇంటరాక్ట్ అవుతూ వారికి ఏ అవసరాలు ఉన్నాయి, ప్రభుత్వం పరిధిలో వాటిని ఎలా నేరవేర్చాలి అనే కోణంలో చిత్తశుద్ధితో విధులు నిర్వహించారని అన్నారు.

స్నేహపూర్వక వాతావరణంలో సజావుగా గత 11 నెలల సమయం గడిచిందని, మహిళల అభ్యున్నతి, ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యా శాఖపై కలెక్టర్ తనదైన ముద్ర వేశారని అన్నారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమయంలో జరిగిన కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన ఏవీ ను ప్రదర్శించారు. బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వివిధ సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి , జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాఫీగా జరుగుతున్న 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ

**జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్**

**3 లక్షల 3 వేల 596 మంది రేషన్ కార్డులకు అందిన మూడు నెలల రేషన్**

**జూన్ 30 వరకు రేషన్ షాపులలో రేషన్ బియ్యం పంపిణీ**

**ఖమ్మంలో పలు రేషన్ షాపులను తనిఖీ చేసిన డిసిఎస్ఓ**



**ఖమ్మం, జూన్ 17, ప్రభాతవార్త :**

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ పంపిణీ ప్రక్రియ సాఫీగా జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను డిప్యూటీ తహసిల్దార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ నెలలో 3 నెలల రేషన్ ను రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, దీని కోసం మన జిల్లాకు 21 వేల 915 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం స్టాక్ వచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 4 లక్షల 15 వేల 904 రేషన్ కార్డులకు ఇప్పటి వరకు 3 లక్షల 3 వేల 596 రేషన్ కార్డులకు రేషన్ షాప్ ల నుంచి మూడు నెలల రేషన్ అందిందని అన్నారు. రేషన్ బియ్యం సరఫరా అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అక్రమ బియ్యం రవాణా జరగకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో, ఆర్డిఓ ల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లు చేపట్టిన తనిఖీలలో భాగంగా ఖమ్మం అర్బన్, పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల్లో ఇప్పటి వరకు 5 అక్రమ బియ్యం రవాణాదారులపై 6ఏ కేసులు నమోదు చేసి 7 లక్షల 29 వేల రూపాయల విలువ గల 213 క్వింటాళ్ల సన్న బియ్యంతో పాటు 12 లక్షల 50 వేల రూపాయల విలువ గల 3 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.

రేషన్ డీలర్లు రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యం సక్రమంగా అందించాలని, జూన్ 30 వరకు అన్ని రేషన్ షాపులు తెరిచి ఉంచి బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ కార్డుదారులు తప్పని సరిగా తమ రేషన్ తీసుకుని వెళ్లి సన్నబియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం బయట అమ్మితే రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని, అలాగే కొన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్
భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364